అద్భుతమైన చికిత్స
దురభ్యాసాలకులోనై ధాతునష్టం చెంది, దాంపత్యసౌఖ్యంసుఖంలేనివారు 15 రోజులపైస్థాంపుసంపి, సంప్రదించండి.
డాక్టర్-ఎ.పూర్ణచంద్రరావు, N.D.F.N.F.U (Ceylon)
సెక్సుస్పెషలిస్టు
నాగేశ్వరరావు సంతులురోడ్డు
గాంధీనగరం — విజయవాడ.3.

స్థాపితము 1926 రిజిష్టర్ నెం. ఎ- 92

గోలకొండపత్రిక

సంపాదకుడు ఎన్.నరోత్తమరెడ్డి ఎం.ఏ

సంపుటి 16 సంచిక 111 * హైదరాబాద్ 28-4-1963 ఆదివారము * 4 పేజీలు 7 నయాపైసలు

వివాహములకు సరికొత్త నమూనాలు వచ్చినవి
టె-రె-లి-న్
షర్టులు మరియు బుష్ షర్టులు
దర్శించండి:
పాటిల్ డ్రెసెస్
సుల్తాన్ బజార్, హైద్రాబాద్ .... ఫోన్: 41852

సభ్రీ మంతనాలవల్లకూడా చైనాధోరణి మారలేదు

పెకింగ్ చర్చలవివరాలుమాత్రమేఆయనచెప్పాడనిశ్రీనెహ్రూతెలివిడి

వచ్చే సంవత్సరం ఆఖరుకు దేశంలో స్కూటర్ల ఉత్పత్తి

90 శాతానికి పెరిగే అవకాశాలున్నాయని లోక్‌సభలో కేంద్ర ఉపమంత్రి శ్రీ పి. సి. సేఠీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27

వచ్చే సంవత్సరం ముగిసే సరికి దేశంలో జరుగుతున్న స్కూటర్ల ఉత్పత్తులు నూటికి 90 వంతులు పెరుగగలదని అశించబడుతున్నదని లోక సభలో కేంద్ర ఉక్కు, భారిపరిశ్రమల శాఖ ఉపమంత్రి శ్రీ పి. సి. సేఠీ, డా. సింఘ్వి, శ్రీ గుప్త ప్రభృతుల ప్రశ్నకు చెప్పిన జవాబులో పేర్కొన్నారు.

తృతీయ పంచవర్షప్రణాళికాకాలంలో సంవత్సరానికి 60 వేలు స్కూటర్లు మోటారు సైకిళ్లు, మూడు చక్రాల వాహనాలు దేశంలో తయారు చేయాలన్న లక్ష్యం పెట్టుకోబడిన దన్నారాయన 1962 లో వీటి ఉత్పత్తి సంఖ్య 25,002 అని కేంద్ర ఉపమంత్రి పేర్కొన్నారు గత రెండేళ్లలో మోటారు సైకిళ్లు, స్కూటర్లు, మోపెడ్లు తయారు చేయడానికి కొన్ని లైసెన్సులు యివ్వబడ్డాయన్నారు. ప్రస్తుతం పున్న పారిశ్రామిక యూనిట్లు తమ ఉత్పత్తి కార్యక్రమాలను పూర్తి చేసుకొంటున్నాయని, కొన్నిగా వెలకొల్పబడే యూనిట్లు వచ్చే సంవత్సరం మధ్యలో తమ ఉత్పత్తిని ప్రారంభించి తమ ఉత్పత్తి యిలోరికంగా పెంపుకావడానికి కృషి చేయగలవని కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమలశాఖ ఉపమంత్రి తెలిపారు.

స్కూటర్ల ధరలు

స్కూటర్ల ధరలు తగ్గించేందుకు యే విధమైన చర్యలు తీసుకోబడ్డాయని సభలో అడిగిన ఒక ప్రశ్నకు కేంద్ర ఉపమంత్రి డా॥ సింఘ్వి చెప్పిన జవాబులో పారిశ్రామిక యూనియూనిట్లు తమ ఆర్థిక స్థోమతను సాధించుకొనే సమయానికి స్కూటర్లు మొదట లైసెన్సు వాటి ధరలు తగ్గించటానికి సాధ్యం కాగలవన్నారు.

ఐడియల్-జావా ప్రతిపాదన పూర్తి అయిన తర్వాత అదనముగా మరో 15 వేలు ఉత్పత్తి శక్తిగల పారిశ్రామిక లైసెన్సులు యివ్వబడతాయన్నారు. ఈ సందర్భంలో వచ్చిన అనుబంధ ప్రశ్నలకు యిచ్చిన జవాబులో స్కూటర్ల ఉత్పత్తి నిమిత్తం కొత్త యూనిట్లకు అనుమతి యివ్వబడదని కేంద్ర ఉపమంత్రి శ్రీ పి. సి. సేఠీ తెలిపారు.

గ్రామీణ నీటి సరఫరా పథకం అమలుకు మండలి ఏర్పాటు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27

గ్రామీణ నీటిసరఫరా పథకం అమలును త్వరితం చేయడానికి శ్రీబల్వంత్ రాయ్ మెహతా అధ్యక్షతన కేంద్ర భారత ప్రభుత్వం మంచినీటి సరఫరా మండలిని నియమించింది. వివిధ మంత్రిత్వశాఖలూ, ప్రణాళికా సంఘమూ-వీటి అధ్యక్షులు కేంద్ర యీ పథకాలను అమలు జరుగుతున్నాయి. యీ పథకాలను సమన్వయపరచడం, కేంద్రమూ, రాష్ట్ర ప్రభుత్వాలూ పరస్పరం సహకరిస్తూ వాటిని నిర్వహించేట్లు చూడడం యివే యీమండలి విధులు.

ఈమండలి దేశమంతా పర్యటించి, యీ పథకాల నిర్వహణకు సంబంధించిన విషయాలపై రాష్ట్రప్రభుత్వాలతో చర్చిస్తుంటుంది.

ఈమండలిలో పశ్చిమ్యులు నీరు శ్రీ బల్వంత్‌రాయ్ మెహతా (అధ్యక్షులు), డా॥ కె. ఎల్. రావు, శ్రీ ఆర్. మొరార్జీ, శ్రీ జి.ముఖర్జీ, శ్రీ బి.ఎస్. శ్రీ నాతయ్య, శ్రీ ఎస్. రాజగోపాల్.

ఆయారాష్ట్రాల ప్రత్యేక సమస్యలను చర్చించేటప్పుడు యీమండలి ఆ రాష్ట్రం నుంచి కొంతమందిని సభ్యులుగా చేర్చుకోవచ్చును.

రాష్ట్ర స్థాయిలో ముద్రణకు ఫిలింలకు బహుమతులు

కేంద్ర మంత్రి డా॥ గోపాలరెడ్డి సూచన

హైద్రాబాద్, ఏప్రిల్ 27 (మా విలేఖరి)

ఆంధ్రప్రదేశ్‌లో ముద్రణా పరిశ్రమను అభివృద్ధికితెచ్చి ప్రోత్సహించే కృషి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ముద్రణకు సంబంధించిన బహుమతుల పథకాన్ని ప్రారంభించవచ్చునని కేంద్ర సమాచార మంత్రి డా॥ గోపాలరెడ్డి నేడు సూచించారు. బొంబాయి, బెంగాల్, మద్రాసుల్లోవలె ఆంధ్రప్రదేశ్‌లో ముద్రణాస్థాయి పెంపొందలేదని ఆయన ప్రస్తావించారు.

నేడు నగరంలో పత్రికల సంపాదకులు, విలేఖరుల ఇష్టాగోష్ఠి సమావేశంలో ప్రసంగిస్తూ డా॥ గోపాలరెడ్డి బహుమతుల విషయంలో కూడా ఉత్తమ బహుమతులను రాష్ట్ర స్థాయిలో ఇవ్వడానికి పథకం అమలు పరచవచ్చునని ఇటువంటి పథకాలు గుజరాత్, బొంబాయి, ఒరిస్సాల్లో అమలు జరుగుతున్నాయనీ చెప్పారు. ముడిఫిలిం సమస్యను ప్రస్తావించిన డా॥ గోపాలరెడ్డి 1965 నుండి ఉదకమండలంలోని ముడిఫిలిం ఫ్యాక్టరీ ఉత్పత్తులు నిర్వాతలకు అందగలవన్నారు.

వార్తాపత్రికలకు సంబంధించిన న్యూస్‌ప్రింటు సమస్యకూడా చర్చించబడింది. 5 వేల టన్నుల మేలురకము తెలుపు రకం న్యూస్‌ప్రింటును ప్రభుత్వం వాడకానికి ఉంచదలచినట్లు కూడా ఆయన ప్రస్తావించారు,

సినిమాల్లో చిదరకు చూపించే జాతీయగీతం పార్టు 17 సెకన్లకు తయారు చేయబడిందనీ మొత్తం గీతములో 57 సెకన్ల పార్టు కూడా తీసివేయడం పరిశీలిస్తున్నదనీ డా॥ గోపాలరెడ్డి తెలిపారు.

బొకారో ఉక్కుమిల్లుకు సాయపడేవిషయంపై ఇంకా అనిర్దిష్టస్థితి

- అమెరికా నివేదిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27

బొకారో ఉక్కు కర్మాగార స్థాపనకు ఆర్థిక సహాయము కలిపించే విషయమై అమెరికా ప్రభుత్వము ఇంకా ఏమీ నిర్ణయము తీసుకోలేదు. ఈ సమస్య ఇంకా పరిశీలింపబడవలసి ఉన్నట్లు అమెరికా ఉక్కు, కర్మాగార సాంకేతిక నిపుణుల బృందము తన నివేదికలో తెలియ జేసింది.

ఈ నిపుణుల బృందము నివేదిక ప్రతిని అమెరికా ప్రభుత్వము భారత ప్రభుత్వానికి అందజేసింది. ఈ నివేదికాశాల దృష్ట్యా బొకారో ఉక్కు కర్మాగారము స్థాపన విషయమై అంతిమ నిర్ణయానికి అమెరికా అంతర్జాతీయ సహాయతా సంస్థ గడువు నేటికీ ఏమీ నిర్ణయించలేదు.

అమెరికా ప్రభుత్వము అందజేసిన బొకారో ఉక్కుకర్మాగార వ్యవహార నివేదికను నేడు భారత ప్రభుత్వం విడుదల చేసింది.

బొకారో ఉక్కు కర్మాగారాన్ని మూడు దశల్లో అభివృద్ధి పరచాలనీ ఈఅభివృద్ధి దశలన్నీ 1980లో పూర్తి కావాల్సి ఉంటుందని అమెరికన్ బృందము సూచించింది. రెండోదశ 1971 లో ప్రారంభమవుతుంది.అప్పటి వరకూ అంటే ప్రథమదశలో ఈకర్మాగారమువల్ల లాభాలేమీ ఉండవని అమెరికా నిపుణులు తమ నివేదికలో స్పష్టపరిచారు.

బొకారో ఉక్కు కర్మాగారం నిర్మాణములో సాంకేతిక వ్యవహారాలను గురించి, నిర్మాణ స్థలానికి సన్నలుయిలు సౌకర్యాలను గురించి ఇతర ద్రవ్య వస్తువిశేషాలను గురించి భారత ప్రభుత్వంతో ఇంకా చర్చలు జరుపాలని అమెరికా భావిస్తున్నది, వచ్చేవారం అమెరికా స్టేట్ సెక్రెటరీ డీన్‌రస్క్ ఢిల్లీ రాక సందర్భంగా యీ చర్చలు సాగవచ్చు ననుకుంటున్నారు.

చైనా వివాదంవల్ల కాశ్మీరు పరిష్కారావకాశాలు హెచ్చినపట

కరాచీ, ఏప్రిల్ 27

చైనా- ఇండియా సరిహద్దు వివాదం మూలముగా కాశ్మీరు సమస్యా పరిష్కారావకాశాలు హెచ్చినట్లు పాక్ విదేశాంగ మంత్రి జడ్. ఏ. భూట్టో అభిప్రాయపడ్డాడు.

నిన్న సింధు హైద్రాబాదులో అంతర్జాతీయ వ్యవహారాల సంస్థను ప్రారంభిస్తూ భూట్టో కాశ్మీర్ సమస్యతో ముఖ్యముగా సంబంధించినవారు కాశ్మీర్ ప్రజలని పాకిస్తాన్ భావిస్తున్నదన్నాడు. కాని భారతదేశ దృక్పథం వేరుగా ఉందనీ కాశ్మీర్ సమస్య ఇండియా- పాకిస్తాన్‌లకు చెందిన సమస్య అని అది భావిస్తున్నదనీ భూట్టో పేర్కొన్నాడు.

కాశ్మీర్ చర్చల నిర్వహణ వ్యవహారాలలో ఒకరొకరి విధానాలను ఉద్దేశాలనూ ఇండియా - పాకిస్తాన్‌లు బాగా ఎరిగి ఉన్నాయనికూడా ఆతడు ప్రస్తావించాడు.

చైనాతో ఇండియాకు సరిహద్దు వివాదము ఏర్పడినంతమాత్రాన కాశ్మీరు ప్రజల భవిష్యత్తును త్యాగం చేయమనే వీలులేదని భూట్టో అభిప్రాయము వెల్లడించాడు.

కాశ్మీర్ చర్చలు ఫలించినా, విఫలించినా చిట్టచివరకు కాశ్మీర్ ప్రజల హక్కులు సాధించబడగలవని భూట్టో విశ్వాసము ప్రకటించాడు. కాశ్మీర్ ప్రజలకు ఈవరకు జరిగిన అన్యాయాలే కాక ఇప్పుడు చైనా వివాదంద్వారా యుద్ధ ప్రమాదముకూడా వారి ప్రాణం వద్దకు తెచ్చి నిలుపబడిందని భూట్టో అన్నాడు.

జోగీపేటలో ఒకే రోజున 41 ధర్మ లగ్నాలు

(గోలకొండ పత్రిక విలేఖరి)

జోగిపేట, ఏప్రిల్ 27

జోగిపేట పట్టణములోని ప్రముఖ వ్యాపారస్థులైన శ్రీ చింతల శంకరయ్య యీనెల 26వ తేదీన వేదోక్త పద్ధతిన 41 ధర్మ లగ్నాలు తన భవనము నిర్వహించారు. ఈ సందర్భముగానే ఆయన తన మనమరాలి వివాహముకూడా జరిపించారు. వధూవరులకు లాంఛనాలు, ఆయారుటుంబాలకు భోజనవసతి సౌకర్యాలుకూడా వారి మనుమరాలితో ఆయనే సమకూర్చారు. తర్వాత రాత్రికి వైభవముగా ఊరేగింపు నిర్వహించబడింది.

అందోలు తాలూకాలో ఇన్నిధర్మ లగ్నాలుచేసి ధర్మదాతయని పేరు పొందిన ప్రముఖులు శ్రీ చింతల శంకరయ్య మెదకుజిల్లాలోని శ్రీ అనంతగౌడు అనే కర్షకుడు తర్వాత రెండో స్థానము పొందేనని స్థానికప్రజలు చెప్పుకొనుచున్నారు.

ప్రభుత్వ [illegible] కమ్యూనిస్టు గెరిల్లాల దాడి

హేయిగాన్, ఏప్రిల్ 27

హేయిగాన్‌కు ఆగ్నేయదిశగానున్న తోయ్‌చిన్ జాన్‌పలలోని [illegible] చెందిన ప్రభుత్వ పోస్టుపోస్టుపై కమ్యూనిస్టు గెరిల్లాలు నిన్న ఉదయం దాడి చేశాయి. ఈ దాడి నివారించుటకే తెలియరాలేదని ప్రభుత్వ సమాచార [illegible] కార్యాలయాధికారులు తెలిపారు.

కొత్తసూచనలేమీ తేబడలేదని స్పష్టీకరణ

కొలంబో ప్రతిపాదనల్నిచైనా ఆమోదిస్తే ఇండియా చర్చలకు సిద్ధమేననిపునఃప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27

ఐక్య ఆరబ్ రిపబ్లిక్ ప్రధాని అలీసబ్రీ పెకింగ్ వెళ్ళి చైనా నాయకులతో మళ్ళీ మంతనాలు సలిపి అన్ని విషయాలూ వివరించి నప్పటికీ కూడా చైనా నాయకులు కొలంబో ప్రతిపాదనల్ని ఆమోదించలేదని నేడు ప్రధాని శ్రీ నెహ్రూ తెలిపారు. అలీసబ్రీతో తాను జరిపిన చర్చలనుబట్టిచూస్తే చైనా వారు కొలంబో ప్రతిపాదనల్ని ఆమోదించే ధోరణిలో కూడా లేరని తెలుస్తున్నదని శ్రీ నెహ్రూ అన్నారు.

అలీసబ్రీ, నెహ్రూలు నేడు 2 గంటల 45 నిమిషాలపాటు మంతనాలు జరిపారు. తరువాత శ్రీ నెహ్రూతోకలిసి అలీసబ్రీ విందారగించారు. పిమ్మట రాష్ట్రపతిని అలీసబ్రీ కలిశాడు. ఐక్యఅరబ్ రిపబ్లికు రాయబారి కూడా ఆయన గౌరవార్థం విందు చేశారు. ఈరాత్రి ఉపరాష్ట్రపతి ఆయనకు విందుచేశారు.

ప్రధాని నెహ్రూతో సల్పిన చర్చలు చాలా ప్రయోజనకారిగా ఉన్నాయని అలీసబ్రీ విలేఖరులతో మాట్లాడుతూ వర్ణించారు.

ఈ సమావేశంలో ఇండియా తరఫున విదేశ వ్యవహారాల మంత్రిత్వశాఖ ప్రధానకార్యదర్శి శ్రీ ఆర్. కె. [illegible], విదేశాంగ కార్యదర్శి శ్రీ యం. జె. దేశాయి, పాల్గొన్నారు.

ఐక్యఅరబ్ రిపబ్లికు విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ ఆసియా వ్యవహారాల శాఖ డైరెక్టరు శ్రీ అబ్దుల్ అజీజ్ ఇండియాలోని అరబ్ రిపబ్లికు రాయబారి ఈ సమావేశంలో అలీ సాబ్రీకి సహకరించారు.

ఇండోనీషియా విదేశాంగ మంత్రి డా॥ సుబాంద్రియో యీనేళ చైనా రాయబారిని కలిసి 30 నిమిషాల పాటు చైనా - ఇండియా సరిహద్దు వివాదాన్ని గురించి చర్చలు జరిపినట్లు కూడా జకార్తా నుండి వార్త చేరింది.

విలేఖరులు వేసిన ప్రశ్నలకు జవాబివ్వడానికి ఉపక్రమిస్తూ ప్రధాని నెహ్రూ యీవేళ తనకూ అలీసబ్రీకి మధ్య జరిగిన రహస్య మంతనాల విషయము వివరించడం ఇద్దరికీ ఇబ్బందికరంగా ఉంటుందని ప్రస్తావించారు. అలీసబ్రీ తాను చైనా నాయకులతో జరిపిన మంతనాలను వారు తమకు వెల్లడించిన దృక్పథమూ అదుపై తాను తిరిగి వివరించిన విషయాలూ తనకు (నెహ్రూకు) తెలియజేసినట్లు శ్రీ నెహ్రూ విలేఖరులకు చెప్పారు.

కొలంబో ప్రతిపాదనల్ని మొత్తముగా చైనావారు ఆమోదించే అవకాశము ఉందా అని ఒక విలేఖరి ప్రశ్నించగా ఆవిషయము నేను చెప్పజాలనని నెహ్రూ అన్నారు. కొలంబో ప్రతిపాదనలు ఆమోదిస్తే చైనాతో చర్చలకు ఇండియా సిద్ధమేనని శ్రీ నెహ్రూ పునః ప్రకటించారు.

ఒకప్రశ్నకు జవాబిస్తూ శ్రీ నెహ్రూ వివాద పరిష్కారానికై అలీసబ్రీ కొత్త సూచనలేమీ తేలేదన్నారు. నిజానికి కొలంబో ప్రతిపాదనలన్నీ దాదాపు అమలు పరచబడ్డాయి. రెండుమూడు విషయాలు మాత్రమే మిగిలి పోయాయని నెహ్రూ ప్రస్తావించారు. కాని ఆ రెండు మూడు విషయాలేమిటో చెప్పలేదు.

కొలంబో ప్రతిపాదనల్ని గురించిన భేదాభిప్రాయాలు తొలగవలసినవి ఇదివరకే తొలిగాయి. మిగిలి ఉన్న విషయాలు ముందుగా తొలుగుతాయని తానేమీ చెప్పజాలనని శ్రీ నెహ్రూ ప్రస్తావించారు.

(శ్రీ నెహ్రూ యీ అంశం లడాఖ్ పశ్చిమ భాగాన్నిగురించి పేర్కొన్నారని భావించబడుతున్నది. ఇప్పటికీ ఈ భాగములో చైనావారు రోడ్లు నిర్మాణం హిస్తున్నారు. కొలంబో ప్రతిపాదనల ప్రకారం ఇది ఉండరాదు.)

185-15 ఓట్లతో లోకసభలో అధికార భాషల బిల్లు ఆమోదం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27

లోకసభలో నేడు అధికార భాషలబిల్లుపై వచ్చిన అనధికార సవరణలన్నీ త్రోసిపుచ్చబడి 185-15ఓట్లతో బిల్లు ఆమోదించబడింది. ఇక బిల్లు రాజ్యసభ పరిశీలనకు పంపబడుతుంది.

బిల్లుపై సుదీర్ఘ చర్చ జరిగింది. పదేళ్ళతర్వాత సమీక్షాసంఘం ఏర్పాటును గురించిన క్లాజును గురించిన అంశాలపై నాల్గుసార్లు సభలో ఓటింగ్ తీసుకోబడింది. అధికార సవరణలు మాత్రమే ఆమోదించబడ్డాయి.

తుది ఓటింగులో కాంగ్రెసు సభ్యుడు సేథ్ గోవిందదాస్ తన మనస్సుఒప్పడంలేదని చెప్పి బిల్లుకు వ్యతిరేకంగా ఓటుచేశారు. చర్చలలో పాల్గొని అనేక సవరణలు ప్రతిపాదిస్తూ వచ్చిన ఫ్రాంక్ అంథోనీ స్వతంత్రుడు తుది ఓటింగు సమయములో హాజరు కాలేదు. ద్రవిడమున్నేట్రకజగంవారు నేడు కూడా హాజరు కాలేదు. ఆంగ్ల భాషను వ్యతిరేకించిన సోషలిస్టు సభ్యుడు శ్రీ మణిరాంబాగ్రి బిల్లును సభవారు ఆమోదిరిచిన పిమ్మట వాకౌట్ జరిపారు.

బిల్లు మూడవ పరిశీలన సందర్భంగా చర్చకు జవాబిస్తూ హోంమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ప్రధాని నెహ్రూ హామీలను తు. చ. తప్పకుండా అమలు పరచేట్లు చూడడమే తమ ధర్మమనీ ప్రధాని మాటలు పాటించి అమలుపరచకపోతే ఇక ప్రభుత్వమంటూ ఏమి ఉంటుందనీ అన్నారు. పార్లీ, రాజకీయ స్థాయిలను మించి ఆలోచించాల్సిందనీ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించాల్సిందనీ ఆయన విజ్ఞప్తి చేశారు.

నేడు లోకసభ ఆమోదించిన అధికార భాష బిల్లు ప్రకారం 1965 జనవరి 26 నుండి అధికార వ్యవహారాలకు హిందీతోపాటు ఇంగ్లీషుకూడా వాడబడవచ్చు. పదేళ్ళతర్వాత 30 మంది ఎం.పి.లతో ఒక సమీక్షా సంఘాన్ని పార్లమెంటు తీర్మానము ద్వారా ఏర్పాటు చేయాలి. ఆ సమీక్ష సంఘ నివేదికను రాష్ట్రపతుల్వాలకు, పార్లమెంటుకు అందజేస్తారు. రాష్ట్రాల అభిప్రాయాల్ని గమనించి ఆ నివేదిక ఉత్తర్వులు ఇవ్వబడుతాయి.

గోదావరిలో రాజేన్‌బాబు అస్థి నిమజ్జనం

రాజమండ్రివద్ద శ్రీ ఎ. సి. చేనిర్వహణ

రాజమండ్రి, ఏప్రిల్ 27

గోదావరి రైల్వే బిడ్జివద్ద పుష్కరిఘట్టంలో రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి వేదోక్త విధులతో రాజేన్‌బాబు అస్థినిమజ్జనం జరిపారు. బిహార్ ప్రభుత్వ అండర్ సెక్రటరి శ్రీ ఎస్. సి. చౌధరి చితాభస్మ పాత్రను తెచ్చారు. జిల్లా కలెక్టర్ శ్రీ రాంకె వేపా, డి. ఎస్. పి. శ్రీ సి. రాఘవేంద్రరావు, మున్సిపల్ చైర్మన్ శ్రీ ఎస్. వి. నరసింహం, జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ తోట రామస్వామి; డి. సి. సి. అధ్యక్షుడు శ్రీ రామలింగరాజు పుష్పగుచ్ఛాలు ఉంచారు.

రాజమండ్రి స్టేషన్ నుండి టౌన్‌హాల్ వరకు చితాభస్మ పాత్రను ఊరేగింపు టౌన్‌హాల్ వరకు ప్రజాదర్శనార్థం కొంతసేపు ఉంచారు.

ఢిల్లీకి శాన్స్, రస్క్, మౌంట్‌బాటెన్ల రాక

వచ్చేవారంలో

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26

బ్రిటిష్ కామన్వెల్త్ వ్యవహారాల మంత్రి డంకన్ శాన్స్ ఢిల్లీకి మే 2 న లేదీ గురువారం రానున్నట్లు తెలుస్తున్నది. అమెరికా విదేశాంగ మంత్రి డీన్‌రస్క్ కూడా అదేరోజున వచ్చి మూడుదినాలుంటాడు.

లార్డుమౌంట్‌బాటెన్ ఏప్రిల్ 29న బొంబాయికి చేరతాడు. అక్కడాయనకు నౌకాదళ వందన సమర్పించబడుతుంది. ఆ సాయంత్రం ఆయనకు ఐ.ఎన్.ఎస్. విక్రాంత్‌లో సన్మానము జరుగుతుంది. మౌంట్‌బాటెన్ ఢిల్లీకి 30న చేరతారు. ఢిల్లీలో ఆయన మూడు దినాలుండి రక్షణ మంత్రిని, మూడు సాయుధదళాల అధిపతుల్ని, రాష్ట్రపతిని కలుస్తారు.

బ్రిటిష్ హైకమిషనర్ సర్ పాల్ గోరెబూత్ నేడు ప్రధాని నెహ్రూతో విదేశాంగ కార్యదర్శి శ్రీ దేశాయిని కలిశారు. లార్డుమౌంట్‌బాటెన్ రాకను గురించి యీ సమావేశాలు జరిగినట్లు భావించబడుతున్నది.

అటార్నీ జనరల్ అభిప్రాయం తెప్పించడానికి ఆర్థిక మంత్రి ఆమోదం

ఆ తరువాతనే నిర్బంధ డిపాజిట్ల బిల్లుపై చర్చలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27

నిర్బంధ డిపాజిట్ల పథకం బిల్లు రాజ్యాంగ సమ్మతమాకాదా అను విషయాన్ని స్పష్టపరిచేందుకు లోకసభకు అటార్నీ జనరల్‌ను రాయిచాలన్న ప్రయత్నాలన్నీ నేడు పరాకాష్ఠముగా విఫలం కావించబడ్డాయి.

అటార్నీ జనరల్ అభిప్రాయాన్ని తెప్పించి తాను సభకు అందజేస్తానని ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయి ప్రకటించారు.

కాగా బిల్లుపై చర్చలు అటార్నీ జనరల్ అభిప్రాయ నివేదిక సభకు అందించిన తర్వాతనే కొనసాగింపబడుతాయి.

అనలు యీ బిల్లుపై చర్చకు 3 గంటలే కేటాయించబడింది. కాని సోమవారం రాత్రి నుండి పొడుగుతున్న యీ బిల్లు చర్చలు ముఖ్యంగా బిల్లు అంశాలపై కాక దాని రాజ్యాంగబద్ధతను గురించి సాగాయి. అవి మూడూ ఇప్పటికి 7 గంటలపైకుగా సాగాయి.

బోగస్ కంపెనీలతో భారత ప్రభుత్వ ఒప్పందం

న్యూఢిల్లీ: ఏప్రిల్ 27

కొచ్చిన్‌లో 2 క్షర మిలియన్ టన్నుల శక్తిగల నూనెశుద్ధి కర్మాగారం ప్రభుత్వ రంగములో నెల్లవదిపర్వాటు చేసేందుకు అమెరికాలోని ఫిలిప్స్ పెట్రోలియం సంస్థతో నేడు భారతప్రభుత్వం ఒప్పందము కుదుర్చుకుంది.

కొచ్చిన్ నూనెశుద్ధికర్మాగారంలో భారత ప్రభుత్వానికి 51 వాటాలు, ఫిలిప్స్‌సంస్థకు 25వాటాలు, ప్రభుత్వం ఆమోదించే వివిధ ఇతర సంస్థలకు మిగిలిన వాటాలు ఉంటాయి.

ఒప్పంద ప్రకారము వెంటనే పని ప్రారంభింపబడి 30 నెలల్లోగా పూర్తి చేయబడవలసి ఉంటుంది.

క్రూడాయిల్‌ను సరసధరలకు ఫిలిప్స్‌సంపెనీ సప్లయి చేస్తుంది, శుద్ధి చేయబడిన నూనెను ప్రభుత్వం పంపిణీ చేస్తుంది.

ఒప్పందసమయంలో గవర్నరు ఇంధ పాల మంత్రి శ్రీ మాలవీయ కూడా హాజరయ్యారు.

రాజస్థాన్ ముఖ్యమంత్రి సుఖాడియా ఆస్ట్రేలియాకు పయనం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27

రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా ఆస్ట్రేలియా, అమెరికా దేశాలలో 35 రోజుల పాటు పర్యటించడానికి గాను నేడిక్కడి నుండి బయలుదేరి వెళ్ళారు.

ఆయనవెంట రాజస్థాన్ వ్యవసాయ శాఖా మంత్రి కూడా వెళ్ళారు.

ఆస్ట్రేలియాలో వారు పది రోజుల పాటు ఉంటారు. అక్కడి ఉన్ని పరిశ్రమ అనలాలిస్తున్న కొత్త పద్ధతులను తెలుసుకుంటారు. వివిధ ఉన్ని పరిశ్రమ కేంద్రాలను సందర్శిస్తారు. రాజస్థాన్‌లో ఉన్ని కీలక పరిశ్రమ.

గోవా రైల్వే లైన్లు

మే 1 నుండి దక్షిణ రైల్వే స్వాధీనం

మద్రాసు, ఏప్రిల్ 27

గోవా ప్రాంతంలోని రైల్వేలను మే 1 నుండి దక్షిణ రైల్వే స్వాధీనం చేసుకుంటుంది. గోవా రైల్వేలో కాలు నుండి వాస్కోడాగామావరకు పట్టాల్లో డివిజన్‌లో చేర్చబడుతుంది.

కొచ్చిన్‌లో నాల్గో నూనెశుద్ధి కర్మాగారం

అమెరికా ఫిలిప్స్ కంపెనీతో భారత ప్రభుత్వ ఒప్పందం

న్యూఢిల్లీ: ఏప్రిల్ 27

కొచ్చిన్‌లో 2 క్షర మిలియన్ టన్నుల శక్తిగల నూనెశుద్ధి కర్మాగారం ప్రభుత్వ రంగములో నెల్లవదిపర్వాటు చేసేందుకు అమెరికాలోని ఫిలిప్స్ పెట్రోలియం సంస్థతో నేడు భారతప్రభుత్వం ఒప్పందము కుదుర్చుకుంది.

కొచ్చిన్ నూనెశుద్ధికర్మాగారంలో భారత ప్రభుత్వానికి 51 వాటాలు, ఫిలిప్స్‌సంస్థకు 25వాటాలు, ప్రభుత్వం ఆమోదించే వివిధ ఇతర సంస్థలకు మిగిలిన వాటాలు ఉంటాయి.

ఒప్పంద ప్రకారము వెంటనే పని ప్రారంభింపబడి 30 నెలల్లోగా పూర్తి చేయబడవలసి ఉంటుంది.

క్రూడాయిల్‌ను సరసధరలకు ఫిలిప్స్‌కంపెనీ సప్లయి చేస్తుంది, శుద్ధి చేయబడిన నూనెను ప్రభుత్వం పంపిణీ చేస్తుంది.

ఒప్పందసమయంలో గవర్నరు ఇంధ పాల మంత్రి శ్రీ మాలవీయ కూడా హాజరయ్యారు.

అంధేరా ప్రవేశ్ కరపత్రం

సర్క్యులేషన్‌కు సంబంధించిన వ్యక్తి అరెస్టు

హైద్రాబాద్, ఏప్రిల్ 27

రెండు రోజులక్రితం అరెస్టు అయిన శ్రీ ఇ.వి. పద్మనాభం "ఆంధ్రప్రదేశ్ లేదా అంధేరా ప్రవేశ్" అనుపేరుతో ఇంగ్లీషులో వ్రాసిన కరపత్రం సర్క్యులేషన్‌ను పురస్కరించుకొని భారతదేశపు నిబంధనల క్రింద పోలీసులు శ్రీ కారుడు అహమద్ మొహియుద్దీన్ అనువ్యక్తిని నేడు ఉదయం అరెస్టు చేశారు.

పోలీసులు అహమ్మదు మొహియుద్దీన్ ఇల్లును కూడా సోదా చేశారు. ఆ కరపత్రం ప్రతులను స్వాధీనపరచుకున్నారు.

ఇసామియాబజార్‌లోని సుదర్శన్ ప్రెస్‌లో ఆ కరపత్రం ముద్రితమైనదని, ఈ సందర్భంలో దాని యజమాని శ్రీ వెంకటయ్యను నిన్న పోలీసులు అరెస్టుచేశారు.

ఈ కేసులో అరెస్టయిన పద్మనాభాన్ని ముఖ్యరాజాదు జైలులో నిర్బంధించారు. ఈ కేసు నిర్వహణకుగాను అడ్వొకేట్ శ్రీ బి. రామచంద్రరావును ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటరుగా నియమించారు.

వివాహములకు నూతన స్టాక్
బనారస్ చీరెలు, ఫ్యాన్సీ దుస్తులు, బుష్‌షర్టింగ్,
నాణ్యమైన వస్త్రము- సరసమైన ధరలు
హన్సరాజ్ మంగీలాల్
క్లాత్ మర్చంట్
A. A. పత్తర్‌గట్టి, ఫోన్: 43671, హైద్రాబాద్

కళాకారులకు శిక్షణ సౌకర్యాలు

తిరుచూరులో విస్తృత శిక్షణ

హైదరాబాదు, ఏప్రిల్ 27

చిన్న తరహా పారిశ్రామిక వేత్తలనుంచికానీ లేక చిన్నతరహా పరిశ్రమలలో పనిచేస్తూ యజమానుల పోత్సాహం లభించిన కళాకారుల వద్దనుంచి గానీ ఈ దిగువ పేర్కొన్న సంస్థలలో వివరించిన పనులలో శిక్షణ పొందడానికి నిర్ణీత ఫారంలో దరఖాస్తులు కోరబడుతున్నవి.

1- లఘుపరిశ్రమల సేవా సంస్థ, తిరుచూరు-4 పద్మనిలువ చేయుట డబ్బాలలో నిండడంలో 8 నెలలు శిక్షణ 1963 జూన్ నుండి 2పుట్ వేర్ సర్వీసు సెంటరు. వెస్టుపోర్టు తిరుచూరు. తోళ్ళ వస్తువుల తయారీలో 6 నెలలు శిక్షణ-1963 జూన్ నుండి శిక్షణకాలంలో శిక్షణ పొందువారికి నెలకి రు. 40/-ల స్టయిపెండు ఇవ్వబడుతుంది.

దరఖాస్తుఫారాలు. వృత్తివనుల వివరాలను కేరళరాష్ట్రంలో తిరుచూరు-4, కేరళ వర్క్‌షాప్‌లేహి రోడ్డులోని లఘుపరిశ్రమల సేవాసంస్థ డైరెక్టరునుంచి పొందవచ్చును. దరఖాస్తు ఫారాలకు, పాస్పోర్టుకు వ్రాయునపుడు అందులో ఏ వృత్తిలో ఏ సంస్థలో పనిచేస్తున్నదీ స్పష్టంగా పేర్కొనాలి. దరఖాస్తు స్వీకరించబడు ఆఖరు తేదీ 30-4-1963.

భోపాల్‌లో ఉపాధ్యాయ శిక్షణ సంస్థ

మే 4 వ తేదీన విద్యా మంత్రి శ్రీమాలిచే శంకుస్థాపన

భోపాల్, ఏప్రిల్ 27

కేంద్ర ప్రభుత్వ విద్యా పరిశోధన శిక్షణ సమితి ఆధ్వర్యంలో మన దేశంలో స్థాపించబడనున్న నాలుగు ఉపాధ్యాయ శిక్షణ సంస్థలలో ఒకటి భోపాల్ లో స్థాపించబడుతుంది. భోపాలులో స్థాపించబడే ఈ ప్రాంతీయ శిక్షణ కళాశాలకు కేంద్ర విద్యా మంత్రి డాక్టర్ కె. ఎల్. శ్రీమాలి మే 3 వ తేదీన శంకుస్థాపనను చేస్తారు- ఈ కళాశాలలో గుజరాత్ మహారాష్ట్ర మధ్యప్రదేశ్‌నుండి వచ్చే ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వబడుతుంది.

ఈ కళాశాలకై మధ్యప్రదేశ్ ప్రభుత్వం వారు గజాల స్థలాన్ని ఇచ్చింది. దీని ఖరీదు 34 లక్షల రూపాయలుంటుంది.

ప్రధాని నెహ్రూకు నగర స్వర్ణకార్మిక సంఘం టెలిగ్రామ్

హైదరాబాద్ ఏప్రిల్ 27

జంటనగరాలలోని స్వర్ణకారులు ఎదుర్కొంటున్న పెక్కు ఇబ్బందులను, బాధలను వ్యక్తపరుస్తూ హైదరాబాద్ స్వర్ణకార్మిక సంఘం ప్రధాన మంత్రి నెహ్రూకు ఒక టెలిగ్రాం పంపినది.

సత్వరమే రాష్ట్రప్రభుత్వం సముచితమైన చర్యలకై కోవాలని ఈ టెలిగ్రాంలో విజ్ఞప్తి చేశారు.

ఈ టెలిగ్రాం ప్రతులను కేంద్ర ఆర్థికమంత్రికి, బంగారం కంట్రోలు బోర్డు అధ్యక్షుడికి, ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌కు, శ్రీ సంజీవరెడ్డికి, శ్రీమతి కుముదినీదేవికి, శ్రీ గురుమూర్తికి పంపారు.

ఆంధ్రప్రదేశ్ జన సంఘం పార్టీ సమావేశాలు

మచిలీపట్నంలో మే 4, 5 తేదీలలో

మచిలీపట్నం, ఏప్రిల్ 27

ఆంధ్రప్రదేశ్ జనసంఘ సమావేశం మే 4, 5 తేదీలలో మచిలీపట్నంలో జరుగనున్నది. రాష్ట్రం నలువైపుల నుండి వేలాది ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరవుతున్నారని భావిస్తున్నారు.

పార్లమెంటులోని జనసంఘనాయకుడు శ్రీ ఏ.బి. వాజపేయి, అఖిల భారత కార్యదర్శి శ్రీ జగన్నాథరావు జోషీ ఈ సమావేశానికి హాజరు కానున్నారు.

ఆయుర్వేద ఇంజక్షన్లు

అధునిక పరికరములతో శాస్త్రీయముగా మా లేబొరేటరీలలో తయారైన ఆయుర్వేద ఇంజక్షనుల క్యాటలాగు వైద్యులకు ఉచితం.

ఇండియన్ మెడిషన్ హౌస్,

విజయవాడ- 2.

శోభకృత్ సం॥ వైశాఖము॥ పంచమి ఉ 10-17 అర్ధరా 9-1 ఉ వ 6-2 మొ: 7-34 వరకు (శాలివాహన శకము: 8-2-1885) 28-4-63 ఆదివారము

శోభకృత్ సం॥ వైశాఖ శు॥ షష్ఠి ఉ 9-1 పున రా 8-51 ఉ వ 8-56 మొ: 10-31 వరకు తె వ 5-4 మొ: (శాలివాహన శకము: 9-2-1885) 29-4-1963 సోమవారము

"వనితగుణంబులు చర్మంబును మాంసము శోణితంబుఁ బురుషగుణతతిన్ వినుమజ్జాస్థి స్నాయువు, లసఘుతపోవిభవ యిట యని శ్రుతి సెప్పున్."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

28 ఏప్రిల్ 1963

ఆది వారము

ఇంగ్లీషు కొనసాగగలదు

—(ం)—

1965 వ సంవత్సరము తరువాతగూడ అధికార భాషగా ఇంగ్లీషు ఉపయోగించబడగలదు; యిది 1965 జనవరి 26వ తేదీ నుండి అమలులోనికి రాగలదు. పది సంవత్సరాల తరువాత అధికార భాషల పరిస్థితి సమీక్షించుట కొరకు భారత రాష్ట్రపతి ఒక కమిటీని నియమించవలెనని, యీ కమిటీ అభిప్రాయాలను రాష్ట్రప్రభుత్వాలు సలహాలనుసరించి అమలు పరచవలెనని బిల్లులోని మరొక క్లాజు ఉద్దేశించుచున్నది; యిక్కడ రాష్ట్రప్రభుత్వాల సలహాలకు తగిన ప్రాముఖ్యత లభించుట అత్యంత ఆవశ్యకమని చెప్పవలెను. రాష్ట్రప్రభుత్వాలు యేకగ్రీవముగ అంగీకరించనిదే రాష్ట్రప్రభుత్వము నియమించిన కమిటీ అభిప్రాయాలను అమలు పరచుట సమంజసముగ నుండదు. ఈ కమిటీ కేవలము అధికార భాషల పరిస్థితిని సమీక్షించుట కొరకని స్పష్టము చేయబడినది.

ఇంగ్లీషు భాషను నిర్నిబంధముగా, నిరవధికముగా కొనసాగించుటకు పార్లమెంటు అంగీకారమును తెలుపుట ముదావహమైన విషయమే: కాని యింతటితో హిందీ వాదుల విపరీత చేష్టలు సమసిపోయినవని అనుకొనుటకు లేలులేదో, ఏదో విధముగా, దొడ్డిదారి ద్వారా, హిందీని మన నెత్తిమీద రుద్దడానికి, గరళము వంటి హిందీ భాషా పదజాలాన్ని మన గొంతులలో నింపడానికి చాటు మాటు ప్రయత్నాలు జరుగుచునే యున్నవి. పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలలో హిందీని ప్రవేశ పెట్టుట యెంతమాత్రమును న్యాయము కాదని వేము పలు మారులు హెచ్చరించి యున్నాము హిందీని ప్రవేశ పెట్టుట వలన పరీక్షల స్థాయి దిగజారుటతో పాటు హిందీ మాతృ భాషకాని వారికి చెప్పనలవికాని అన్యాయము జరుగగలదు. మన రాజ్యాంగ చట్ట నిర్ణయానికి వ్యతిరేకంగా హిందీ అంకెలను వాడుట జరుగుచున్నది. మధ్యయుగపు మనస్తత్వముతో హిందీ వాదులు చేయుచున్న అర్థరహితమైన పనులను యిక యీదళలోనైనా నిలపివేయకపోయినచో మన జాతీయ సమైక్యతకు భంగము కలుగగలదు.

బిరుద ప్రదానోత్సవంపై భారతీయ వార్తా చిత్రం

బొంబాయి, ఏప్రిల్ 27

ఏప్రిల్ 25 న విడుదల చేయబడిన వార్తా చిత్రంలో రాష్ట్రపతిభవన్‌వద్ద బిరుదు ప్రదానోత్సవం, మాస్కో, ఢిల్లీలమధ్య నడిచే తొలి విమానము పాలం విమానాశ్రయానికి చేరుకోటం, ఈ దేశంలో ఘానాలాండ్ విదేశాంగ మంత్రి మూడురోజులపర్యటన, ఉక్కు వస్తువుల కొనుగోలుకు ఇండియా బిటన్ చేసుకున్న ఒప్పందం మొదలైనట్టి రాజధాని పట్టణం విశేషాలు చూపబడినాయి.

వైర్య సాహసాలను ప్రదర్శించినందుకు బహూకరించబడే బహుమతులను ఢిల్లీలో సాయుధబలాలవారు స్వీకరించటం, జాలిలో అగ్నిపర్యతం బ్రద్దలవటం మొదలైనవిగూడా దీనిలో వున్నాయి.

మైసూరురాష్ట్రంలో ఒకమేల్కోటే వద్ద వార్షికోత్సవం, మహావీర్ జయంతి ఉత్సవాలు, హైద్రాబాదులో గుల్బర్గా ఖవాజాబందే నవాజ్ వార్షికఉరుసు పండుగ మొదలైనట్టి మత సంబంధ ప్రాముఖ్యగల అంశాలుగూడా దీనిలో చూపబడినాయి.

కేంద్ర వరి పరిశోధనా సంస్థపై డాక్యుమెంటరీ చిత్రం

కేంద్ర వరి పరిశోధనా "సంస్థ"అన్న డాక్యుమెంటరీచిత్రం నేడు విడుదలౌతుంది. దేశంలో వరిధాన్యం ఉత్పత్తిని పెంచటానికి ఉత్తమ పద్ధతులను కనిపెట్టటంలో ఒరిస్సాలో కటక్‌లోనున్న కేంద్ర వరిశోధనాసంస్థ నిర్వహిస్తున్న పరిశోధనలనుగురించి యిది వివరిస్తుంది.

అవాంతర పరిస్థితి: రచయితలు

రచయిత తానూ అందరితోపాటు వాడనని గుర్తించాలి: భాస్కరభట్ల

పత్రికా ప్రతినిధి: నమస్కారమండి భాస్కరభట్లవారూ!

కృష్ణారావుగారు: నమస్కారమండి దయచెయ్యండి.

ప్ర: ఏదో వ్రాసుకొంటున్నట్లున్నారు. మీపనికి అడ్డురావటం లేదు కదా?

కృ: తీరికగా వున్నప్పుడల్లా ఏదో వ్రాస్తూంటాను. ఫరవాలేదు.

ప్ర: ప్రస్తుత అత్యవసర పరిస్థితిని గూర్చి, రచయితల కర్తవ్యాన్ని గూర్చి తమలో కొన్ని నిముషాలు సంభాషిద్దామని వచ్చాను కృష్ణారావుగారూ!

కృ: అహా! అడగండి. అలానే నాకు తోచిన సమాధానాలు చెబుతాను.

ప్ర: ప్రస్తుత పరిస్థితిలో రచయితల కర్తవ్యమేమిటో కాస్త చెబుతారా?

కృ: పెద్ద ప్రశ్నే వేశారు. చూడండి- అసలు యీ అత్యవసర పరిస్థితి మనం తెచ్చిపెట్టుకొన్నది కాదు. చైనా పాలకులు మనసెత్తిమీద రుద్దారు. మన శాంతి ప్రియులం- ప్రారబ్ధం నుంచి అదే వాతావరణంతో మెలగుతూ, అదే విధానానికి అలవాటు పడిన వాళ్ళం. మన మేమిటో- మనదేశమేమిటో. అంటూ బ్రతుకుతూ వచ్చాం. మనం ఇతరులజోలికి అనవసరంగా ఎన్నడూ వెళ్ళలేదు. మన విదేశాంగ నీతికూడా సత్యాహింసలపైనే ఆధారపడి వున్నది. రాజకీయ స్వాతంత్ర్యాన్ని సాధించిన తర్వాత పంచవర్ష ప్రణాళికలద్వారా ఆర్థిక స్వాతంత్ర్యం కోసం మనం పోరాడుతున్నాం. ఇందులో మనం ఇంకా పూర్తిగా కృతకృత్యులం కాలేదు. ఇంతలోనే చైనా మనను దొంగదెబ్బ పొడిచింది. మిత్రద్రోహం చేసింది. 1962 సెప్టెంబరు 8వ తేదీన మనసరిహద్దులపై పెద్ద పెట్టున దాడి జరిపింది. మన శాంతియుత జీవిత విధానానికి భంగం కలిగించింది. మన అభివృద్ధి అమాంతంగా అరికట్టింది.

ప్ర: నిజమేననుకోండి. అత్యవసర పరిస్థితిని తెచ్చిపెట్టింది చైనా యే. అందుకోసమే, యీ అత్యవసర పరిస్థితి ఎలాగూ తప్పదు కనుక, రచయితలు యీ ఆపద సమయంలో ఎలా వ్యవహరిస్తే ఉచితంగా వుంటుందని నా ప్రశ్న.

కృ: ప్రజలనుంచి రచయితలను వేరుచేయకండి. ప్రజాబాహుళ్యంలో వాక్షుకూడా ఒకభాగమే. రక్షణకృషికి ప్రజలంతా ఏ విధంగా తోడ్పడుతున్నారో- రచయితలు కూడా ప్రజలే గనుక- వారూ అదే విధంగా తోడ్పడవచ్చును. రక్షణనిధికి విరివిగా విరాళాలు ఇవ్వవచ్చు. ఇస్తున్నారు కూడా. రచయితలు ప్రజలలో ఒక భాగంగా, రక్షణనిధికి ధన, సామగ్రిని సేకరించటానికి గడపా గడపా తిరుగవచ్చు.

ప్ర: రచయితలు హృదయపూర్వకంగా ఇవన్నీ చేస్తున్నారా? లేక ఇకముందు చేయవలెనా?

కృ: ఇతరులూ వారు చేశారో, చేయలేదో నేను చెప్పజాలను. అయితే చేయవలసిన బాధ్యత వారిమీదఉన్నది.

ప్ర: ఈ బాధ్యతలు రచయితల మీదనే కాదు.. భారత భూమండలం మీద జన్మించిన ప్రతి వ్యక్తి పైనా వున్నది. రచయిత, ఒక భారతీయుడుగా గాక, ఒక రచయితగా ఎంత వరకు దేశరక్షణ కృషికి చేయూత నిచ్చాడుటారు?

కృ: ఈ ప్రశ్నకు సమాధానం అంత ఉత్సాహంగా చెప్పలేం. ఇలాంటి తరుణంలో రచనల ద్వారా ప్రజలను పురికొల్పటమే రచయితల కర్తవ్యం. కాని యీ చైనా దురాక్రమణ అనంతరం పెద్దగా- చెప్పుకోదగినన్ని రచనలు వెలువడలేదు. రచయితలు తమ కర్తవ్యం పాలనలో చెప్పుకోదగినంత కృతకృత్యులు కాలేదని మాత్రం చెప్పక తప్పటంలేదు.

ప్ర: మరి ఇటీవలనే చైనా దండయాత్రకు సంబంధించి కొంత సాహిత్యం వెలువడిందిగదా? కొన్ని గేయాలు రేడియోల్లో వినుపిస్తున్నాం; ఇతరత్రా పత్రికలో చదువుకూనే వున్నాం. మరి వాటి మాటేమిటి?

కృ: కొద్దో, గొప్పో రచనలు వస్తున్నమాట వాస్తవం. రచయితలు పద్యాలు, గేయాల ద్వారా ఆ పని చేస్తూనే వున్నారు. రేడియోలో ఎన్ని గేయాలు ప్రసారమవుతున్నాయి. ఇవి అక్షరాస్యులూ, నిరక్షరాస్యులు అన్న భేదంలేకుండా ప్రజలందర్నీ ప్రబోధిస్తున్నాయి. కాగా కొన్ని నాటికలూ, రూపకాలుకూడా ప్రసారమవుతున్నాయి. ఈ మధ్య ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రచురించిన ప్రబోధాత్మక తెయరుపుటి "శంఖారావం" చూచాను. రేడియో సాధనాన్ని మినహాయిస్తే, ఇతరత్రా వెలువడిన రచనలు బహుకొద్దేనని చెప్పాలి.

ప్ర: రచనారంగంలో "దేశరక్షణ" విషయమై ఇలాంటి నిరాశాజనకమైన వాతావరణం ఏర్పడటానికి కారణాలేమైనా వున్నాయాండీ?

కృ: సాధారణముగా మన రచయితలు ఇలాంటి దేశరక్షణకు సంబంధించిన విషయాలకు చెప్పదగినంత ప్రాధాన్యత ఇవ్వకపోవటం మొదటి కారణం. అందాకా ఎందుకు-? సత్యాగ్రహోద్యమం సంవత్సరాల తరబడి జరిగింది. మీకు తెలిసిందే. ఆ ఉద్యమాన్ని ప్రతిఫలింపజేస్తూ ఎన్ని రచనలు వెలువడినవంటారు?.... చాలా తక్కువే.... ఆ కొద్ది రచనల్లో రాయప్రోలు, విశ్వనాథ,కొడాలి ప్రభృతుల రచనలు మాత్రం మనకు యీనాడు మిగిలాయి. ఇక గద్యరచనల్లో ఉన్నవ లక్ష్మీనారాణగారి "మాలపల్లి" మినహాయిస్తే చెప్పదగినవి మరేం వున్నాయి?

ప్ర: కేవలం రచయితలకు ఆ అంశంపై శ్రద్ధలేకపోవటమే ఇందుకు కారణమంటారు?

కృ: మరికొన్ని కారణాలు కూడా లేకపోలేదు. అనుకోకుండా చైనా దాడి జరపటంతో ప్రజలు ఒక్కమారు దిగ్భ్రమచెందారు. జాతీ చెంటనే కోలుకొని, దిగ్భ్రమలోంచి తెప్పరిల్లుకొని, ఏకవ్యక్తిగా నిలిచి చైనా దౌర్జన్యాన్ని ప్రతిఘటించింది. ఈ దిగ్భ్రమ రచయితల్లోనూ కలిగింది. దానికితోడు సరిహద్దులకు ఆంధ్రదేశం చాలా దూరంగా వుండటంవలన మన ప్రజలపై దీనిప్రభావం బాగా పడలేదు. అదేవిధంగా ఇది మన రచయితలను కూడా అంత యెక్కువగా ప్రభావితులను చేయలేకపోయింది. పరిస్థితులు పూర్తిగా అర్థం కాకపోవటం కూడా ఒక కారణమే,

ప్ర: దేశభక్తికి సంబంధించిన గేయాలు, పద్యాలు కొద్దో గొప్పో వెలువడినవని అంటున్నారు. గేయాల పల్లె, అపద్యాలవలన ప్రజల్లో చైతన్యం వచ్చిందంటారా?

కృ: ప్రజలలో ఉద్వేగం కలగాలని, ప్రతిపిరుగూ ఒక సైనికుడుగా తయారయి రణరంగానికి వెళ్ళేందుకు రచయిత తన రచనలను చేయవచ్చు. రచయితకు లక్ష్యం సిద్ధించకపోవటానికి ప్రజలలో యెక్కువమంది అక్షరాస్యులు కాకపోవటం కూడా ఒక కారణం.

ప్ర: నిరక్షరాస్యులదృష్టిని కూడా ఆకర్షిస్తున్న రేడియో ద్వారా కూడా యీ ప్రబోధ గీతాలు-ప్రసారం అవుతున్నాయి. మరి దీనికేం చెప్తారు?

కృ: ప్రతి నిరక్షరాస్యుడూ, దేశభక్తిగీతాలు విని- ఉద్వేగం చెందుదామని- ఇరవైనాలుగు గంటలూ రేడియోవద్దనే మూర్చొంటాడనే నమ్మకం ఏమిటి?- అలా మూర్చొనే వ్యక్తులున్నా, ప్రతి ఇళ్లోను,ప్రతి పల్లెసీమలోను రేడియో వుండేదుకు తగినన్ని అవకాశాలు లేవు, ప్రస్తుత పరిస్థితిలో.

ప్ర: అపలు ఈనాడు రచనలు చేసేవారికి- అంటే దేశభక్తి రచనలు- అసలు చైనా ఎక్కడున్నదో. లడఖ్ అంటే ఏమిటో, మెక్‌మాహన్ అంటే సరిహద్దు రేఖలపేరో- లేక పొద్దున్నే పేపరిచ్చే కుర్రాడి పేరో- సరిగ్గా తెలియదనిఆరోపణలువినవస్తున్నాయి. అవి తమదృష్టికి కూడా వచ్చాయనుకుంటాను.

కృ: ఇందాక చెప్పాను కదండీ. ఈ దండయాత్ర అకస్మాత్తుగా జరిగింది గనుక, అందులోంచి తెప్పరిల్లుకోటానికి కొంతకాలం పట్టింది. చైనావారి ఉద్దేశ్యాలు, దురాగతాలు అర్థం కానందున కూడా కొంత కాలం విలంబనం జరుగుతున్నది. నిటి ఫలితంగా పరిస్థితులను రచయితలు చక్కగా అర్థం చేసికోలేక పోవటంతో ఆశ్చర్యంలేదు. రచయిత అంటే ఆకాశంనుంచి వూడిపడిన గంధర్వుడు కాదుగా- అతనికి కూడా అందరికీ మల్లే ఏవో సాధక బాధకలు వుంటూనే వుంటాయి.

ప్ర: చైనావారు యుద్ధవిరమణ ప్రకటించారు. శాంతిసాధనకు భారీ ఎత్తున ఇండియా ప్రభుత్వం కృషి చేస్తున్నది. దేశం మాటు మణిగినట్లు అనిపిస్తున్నది- ఈ తరుణంలో రచయితల కర్తవ్యం ఏమిటి?

కృ: చైనావారు అకస్మాత్తుగా దాడిజరపటం ఉన్నట్టుండి యుద్ధవిరమణ చేయటం- శాంతి ప్రియులం అంటూ "కల్లిబొల్లి" కబుర్లు చెప్పటం నమ్మశక్యములు గాకున్నాయి. మన జాగ్రత్తలో మనం వుండాలి. రచయితలకయినా తరుణం మించిపోయిందేమో లేదు. చైనా దురాక్రమణతో సంఘటితమయిన జాతిలో, ఐక్యతను పటుతరంచేయటం రచయితకర్తవ్యం- సంఘములోని కుళ్లు కడిగివేయటానికి ఇదే సుచిలవసరం. ఇది మనదేశం- దీని కోసం మన ప్రాణాల్నిఅయినా బలిపెట్టటానికి ప్రజలను సన్నద్ధపరచటమే రచయిత కర్తవ్యం. తన రచనల ద్వారా యావన్మంది జాతిని కదిలించాలి. చైనామోసాన్ని, మిత్రద్రోహాన్ని కళ్ళకుకట్టేలా చూపాలి. ఇందుకు ఇతోధికంగా ఉపకరించే వచన రచనలతో రచయితలు ముందడుగువేసి యీ పవిత్రాధ్యాత్మక విరుసమరంలో స్వీకరించాలి. వీలునుబట్టి రచయితలు కూడా సైనులో చేరాలి- కారణం? వారుకూడా ప్రజాబాహుళ్యంలో ఒక భాగమే. సైనికులుగా వుంటే కొత్త అనుభవం వస్తుంది. నూతన అనుభూతులుకలుగుతాయి. ఆ అనుభవాన్నే ఆధారంగా చేసికొని రచనలను మరీ వాస్తవికంగా చిత్రీకరించవచ్చును. రచయిత సమాజంతో విడివడివుండలేదు. సమాజంలో ఒక వ్యక్తిగా మెలగుతూ, అదను సమాజపు చిత్తవృత్తిని గమనించాలి. అప్పుడుగాని అతను మంచి రచనలు చేయలేడు. తన రచనల ద్వారా లోక కల్యాణం కోసం పాటుపడలేడు.

క్యూబా ప్రధాని కాస్ట్రో మాస్కో ఆగమనం

మాస్కో, ఏప్రిల్ 27

కృశ్చేవ్ ఆహ్వానముపై క్యూబా ప్రధాన మంత్రి డాక్టర్ ఫిడెల్ కాస్ట్రో స్నేహపూర్వక పర్యటనపై నేడిక్కడికి అరుదెంచారని టాస్ వెల్లడించింది.

చక్కెర వర్తకులు అక్రమ చర్యలకు దిగితే కఠిన శిక్షలు తప్పవని హెచ్చరిక

హైదరాబాద్, ఏప్రిల్ 27

హైదరాబాదు జిల్లా కలెక్టరు శ్రీ వి.కె. వాచా చక్కెర విక్రయించేటోకు వ్యాపారులను నిన్న కలుసుకొన్నారు. వారికి లైసెన్సులు పునరీకరించేయడానికి ఏర్పాట్లు చేశారు.

వారికి కేటాయించిన కోటాపెక్కువారాల వరకు సరిపోతుంది. త్వరలో మరికొంత కోటా కూడా కేటాయించబడనున్నది.

ప్రజలకు చక్కెర సరఫరా చేయడానికి హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నిర్వహిస్తున్న సరసధరల దుకాణాలలో ఏర్పాట్లు చేయబడినవి.

టోకు వ్యాపారస్తులనిజా షుగర్ ఫ్యాక్టరీ గోదాములనుండే తగినంత స్టాకు స్వీకరించి చిల్లర వ్యాపారులకు పంపిణీ చేశారు.

చక్కెర వ్యాపారములో అక్రమ విధానాన్ని అవలంబిస్తే, భారత రక్షణ నిబంధనల క్రింద కఠినచర్య తీసుకుంటానని కలెక్టరు వర్తకులను హెచ్చరించారు.

ప్రభుత్వం నిర్ణయించినధరకు మించి చక్కెర అమ్మే వర్తకులపై పోలీసులు నిన్న చర్యలు గైకొన్నారు.

నికిద్రాబాదులోని 11 మంది వర్తకులపై పోలీసులు కేసులు రిజిస్టర్ చేశారు. ఇలాగే వేరే ప్రాంతాలలో కూడా పోలీసులు చర్యలు గైకొన్నారు.

హైదరాబాద్ పురపాలక సంఘం సమావేశం

హైదరాబాదు, ఏప్రిల్ 27

హైదరాబాదు పురపాలక సంఘం సర్వసభ్య సమావేశం ఏప్రిల్ 29న సాయంత్రం 3 గంటలకు కార్పొరేషన్ హాలులో జరుగుతుంది.

నాగా విద్రోహుల విషప్రచారం నమ్మవద్దు

నాగా సరిహద్దు వాసులకు మణిపూర్ రాష్ట్ర పౌర కమిటీ విజ్ఞప్తి

ఇంఫాల్, ఏప్రిల్ 27

దేశద్రోహులుగా పేర్కొనబడుతున్న నాగా విద్రోహుల కుటిల ప్రచార ప్రభావానికి గురికావద్దని నాగా సరిహద్దులలోని పౌరులకు మణిపూర్ రాష్ట్ర పౌరకమిటీ నిన్న ఒక విజ్ఞప్తి చేసింది.

మణిపూర్ పౌర కమిటీ తన విజ్ఞప్తిలో నాగావిద్రోహులు చేస్తున్న తప్పుడు ప్రచారంలోని అతిరాగాన్ని పేర్కొంటూచైనాకు అనుకూల సహాయం చేయాలన్న లక్ష్యంతోనే యీ ప్రచారం సాగుతోందన్న అభిప్రాయం వ్యక్తం చేయబడినది.

నగరంలో కాంగ్రెసు అధ్యక్షునికి సన్మాన సన్నాహాలు

శ్రీ కొండాలక్ష్మణ్ అధ్యక్షతన ఆహ్వాన సంఘం యేర్పాటు

హైదరాబాద్, ఏప్రిల్ 27

స్థానిక దివ్యజ్ఞానసమాజ్ భవనంలో నిన్న జరిగిన సమావేశంలో మే10వ తేదీన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ డి. సంజీవయ్యను ఘనముగా సన్మానించుటకు మాజీ మంత్రి కొండాలక్ష్మణ్ అధ్యక్షతన సన్మాన సంఘ కార్యవర్గం ఎన్నికయినది. ఉపాధ్యక్షులుగా శ్రీయుతులు కె. యస్. నారాయణ, రామ్మూర్తి నాయుడు, జి.డి. ఇటాలియా; రోషన్ అలీఖాన్, కేశవప్రసాద్ మిశ్రా, జి. వెంకటస్వామి, కార్యదర్శిగా శ్రీ కె. లక్ష్మీనారాయణ, ఉపకార్యదర్శులుగా శ్రీ టి. అంజయ్య, యం.ఆర్. శ్యామ్‌రావు, యల్.ఆర్. నాయుడు, రహమత్ అలీఖాన్. కార్యవర్గ సభ్యులుగా శ్రీయుతులు మాజీ గవర్నరు డా॥ బూర్గుల రామకృష్ణరావు, దిగంబర్‌రావుబిందు, శ్రీనివాస్ రావు ఎజెలీకర్, సుధాకర్‌రావు, వి.వి. రాజు, మిలాప్ ఎడిటర్ యుద్ధవీర్, సత్యనారాయణశాస్త్రి, పండర్‌నాథ్, శ్రీమతులు ఎల్లాప్రగడ సీతాకుమారి, ఆశాదేవి, రాజమణిదేవి, కున్వర్‌రాణి. ఈ సభకు డి.డి. ఇటాలియా అధ్యక్షత వహించారు. సభలో శ్రీ డి. సంజీవయ్య కాంగ్రెస్ అధ్యక్షులుగా అత్యంతక్లిష్ట పరిస్థితుల్లో తమ పదవిని నిర్వహించి దేశమునకు అపారసేవచేశారని శ్రీయుతులు వి.వి.రాజు, మాజీ మంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ రామ్మూర్తి నాయుడు, రోషన్ అలీఖాన్, కేశవప్రసాద్ మిశ్రాలు, కొనియాడారు.

ఫౌండ్రీ ఆపరేషన్సు శిక్షణ

ఎట్టుమనూరులో ఆరు నెలల కోర్సు

హైదరాబాదు, ఏప్రిల్ 27

ఎట్టుమనూరులోని ఉత్పత్తి కేంద్ర మెటలర్జీ ఫౌండ్రీ ఆపరేషన్సులో శిక్షణ కోర్సు 1963 జూన్ 15వ తేదీ నుంచి ఆరంభమవుతుంది. ఇందులో చేరడానికి దరఖాస్తులు స్వీకరించబడు ఆఖరు తేదీ 1963 మే 15.

ఎట్టుమనూరులో కోర్సు 6 నెలల వరకు జరుగుతుంది. ఇక్కడ ఉన్న భారత ప్రభుత్వపు ఉత్పత్తి కేంద్రంలో ఫౌండ్రీ పనులలో శిక్షణ గరప బడుతుంది. శిక్షణ కొరకు ఎన్నుకోబడిన అభ్యర్థులకు నెల 1కి రు. 40ల స్టయిపెండు ఇవ్వబడుతుంది. శిక్షణ పొందుతున్న వారు మధ్యలో కోర్సును విరమించేట్లయితే స్టయిపెండు డబ్బును తిరిగి చెల్లించాలి.

ఈ శిక్షణ కోర్సులో ప్రవేశం కేవలం వృత్తులు నిర్వహించుతున్న చిన్న తరహా పారిశ్రామిక వేత్తలకూ, ఫౌండ్రీ యూనిట్లలో పనిచేస్తున్న కార్మికులకు మాత్రమే పరిమితమై వుంటుంది. కార్మికులు శిక్షణ పొందటానికి వారివారి యజమానులసిఫార్సు పొందివుండాలి.

శిక్షణ పొందే అభ్యర్థులు అక్షరాస్యులై వుండాలి.అభ్యర్థులకుఇంగ్లీషు, ప్రాథమిక గణితం, విజ్ఞానశాస్త్రంలో కార్యనిర్వహణజ్ఞానం వుండాలి. అంతేగాక వారు ఏ వృత్తిలో శిక్షణ పొందదలచుకున్నారో అందులో కనీసం ఒక సంవత్సరం అనుభవం కూడా వుండాలి. ఇంటర్వ్యూ తరువాత అభ్యర్థులు శిక్షణ కొరకు ఎన్నుకోబడుతారు.

పరిశోధనా కార్యకలాపాలకు ముద్దతు

విశ్వవిద్యాలయ గ్రాంట్ల సంఘంచే ఆర్థిక సహాయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27

విశ్వవిద్యాలయాలు, కళాశాలలో ఉపాధ్యాయులుపరిశోధనకార్యకలాపాలను నిర్వహించునట్లు ప్రోత్సహించటానికిగాను విశ్వవిద్యాలయ గ్రాంట్ల సంఘం ఒక పథకాన్ని ప్రారంభించింది. ప్రకృతిశాస్త్రాలు, సాంఘికశాస్త్రాలు, లేదా వ్యాకరణాది శాస్త్రాలలో పరిశోధనలు లేదా విజ్ఞానాత్మక కృషిని నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు ఆ పథకం ప్రకారం ఆర్థికసహాయం యివ్వబడుతుంది.

పరిశోధనపనికి అవసరమై ఉండి అయితే విశ్వవిద్యాలయాలు, కళాశాలలు సామాన్యంగా సమకూర్చనట్టి పరికరాలు ,రసాయనిక పదార్థాలు, పత్రికలు, పుస్తకాలు మొదలైనవానిని కొనటానికి ఆ పథకంక్రింద పరిమితంగా సహాయం ఇవ్వబడుతుంది.

కొలంబో ప్రతిపాదనలకు చైనా ముష్కరుల వింతభాష్యం

ఏ విషయమయినా కాని వ్యండి మాటిగా, సులభంగా అర్థమయ్యే మాటలలో చెప్పడమే పెకిగ్‌కినచ్చదు. అందూ డొంక తిరుగుడుగా చెప్పడమే వారితో వచ్చిన ఇబ్బంది. ఇదేదో చాలదన్నట్టు యథార్థ విషయాన్ని ఏవో మార్పులుచేసి అపార్థం వచ్చేట్టు చూపడంలో పెకింగ్ పెద్దల శక్తిసామర్థ్యాలు అపారం. ఒక్క భారతదేశానికే కాదు చైనా వారితో వ్యవహరించవలసి వచ్చే మిగతా దేశాలవారికి కూడా ఈ విషయం సువిదితమే. కొలంబో సమావేశంలో పాల్గొన్న దేశాలు మొదటిసారిగా ఈ విషయం తెలుసుకున్నాయి.

మాస్ సేటుంగ్ మహాశయుడూ, ఆయన సహచరులూ కూడా అసలు విషయాన్ని మభ్యపెట్టి తమకు అనుకూలమయిన వాదాలను అదే పనిగా చెప్పుకుపోతూ ఉంటారు. యువైస్ అగర్ రిపబ్లిక్ ప్రధాన మంత్రి శ్రీ అలిసాబ్రీ పెకింగ్‌లో చేసిన విందు సందర్భంలో మాట్లాడుతూ చైనా ప్రధాని చౌఎన్ లై కొలంబో ప్రతిపాదనల విషయంలో చైనావారి వైఖరిని గురించి, వాటిని చూము కల్పించిన అర్థాలను గురించి,ప్రస్తావించారు. వీటిని గురించి ముఖాముఖి చైనా, భారతదేశాలు సమావేశమైచర్చించుకోవచ్చునన్నారు ఈ ప్రతిపాదనలో కొన్ని అంశాలతాత్పర్యాన్ని విశదపరచవలసి దిగా మనం కోరిన మీదట కొలంబో రాజ్యాలవారు వివరణలు అందచేశారు. వాటిని మనం ఆమోదించాము.

కాని శ్రీ చౌఎన్ లై చెప్పినవాదం వక్రమార్గాన వుంది. ఈ కొలంబో ప్రతిపాదనల తాత్పర్యాన్ని గురించి మన అభిప్రాయలేమో మనకి ఉన్నాయని ఆయన వాదం. ఇలా అనడంతో మోసం ఉంది. కొలంబో ప్రతిపాదనలు అసలే సరిపడవు అయినవారికి. ఆ విషయం కప్పిపుచ్చడానికి చెప్పేకబుర్లు ఇవన్నీ. కొలంబో ప్రతిపాదనలకి చైనావారు చెప్పే వ్యాఖ్యాత్పర్యం అనేది నిజానికి చైనా వారికిగల పరభుత్వాన్ని మాత్

పాలకులు - వ్యవహారాలు

మెసర్స్ కల్వసూర్యనారాయణ
ఉస్మాన్ గంజ్ అండ్ కమీషన్ ఏజంటు
ఫోన్ నెం 41412 (42262)
హైద్రాబాద్, ఏప్రిల్ 27
(క్వింటల్ ధరలు)

(క్వింటల్ అంటే 100 కిలోగ్రాములు)	
పాలకులు బియ్యం	52-00 53-75
గుజ్జులు	54-50 56-00
నెం 19 నెంబర్లు	52-00 56-00
దొడ్డు బియ్యం	49-00 51-00
బసంగి	49-00 51-50
నానకరాంలు	53-00 56-00
బంగారు తీగెలు	64-00 66-00
గొట్టె బియ్యం	44-00 49-00
24 నెంబర్లు	65-00 68-00
ఎస్. కె. కే. బియ్యం	64-00 66-00
కొత్త సాంబర్లు	58-00 66-00
పాత సాంబర్లు	64-00 76-00
కుసుమ బియ్యం	59-00 60-00
పచ్చజొన్నలు	34-00 35-00
చట్టిజొన్నలు	29-00 34-00
తెల్లజొన్నలు	41-00 50-00
పసుపు	148-00 150-00
కందులు పెదవి	58-00 62-00
కందులు చిన్నవి	53-00 56-00
మినుములు	68-50 74-00
సెనగలు	44-50 45-30
పెసలు	45-00 49-00
ఉలవలు	29-00 31-00
బెల్లం	70-00 85-00
మిరపకాయలు	200-00 280-00
చింతపండు	60-00 90-00
ఉల్లి గడ్డ	15-00 19-00
యెల్లి గడ్డ	55-00 65-00
తెల్లనువ్వులు	90-00 105-00
అముదాలు	56-00 58-00
ధనియాలు	45-00 60-00
కుసుమలు	42-00 45-50
ఇలాతి పల్కు- పెద్దది	95-00 97-00
ఇలాతిపల్కు-సం॥ 18	70-00 71-50
బన్సి గోధుమలు	60-00 70-00
శర్బతి గోధుమలు	51-00 58-00
కంది పప్పు పెద్దది	80-00 82-00
కంది పప్పు చిన్నది	71-00 73-00
సెనగ పప్పు	53-00 55-00
మినుప పప్పు	98-00 102-00
పెసర పప్పు	65-00 67-00
ల్కు-నూనె 10కిలో	16-00 16-06
కల్నిపిండి	24-00 24-25
అనుములు	39-00 42-00
పత్తిగింజలు	37-00 38-50

జగత్ప్రఖ్యాతినందిన
శతమూలికాదితైలమ్ము
లోహోత్పకసిందూరముతో 40 రోజులకు, రు/20-
మేహపిడ, సుఖవ్యాధులచే కలుగు బగ్గి మచ్చలు మాన్పి రక్తము శుభ్రపరచి బలము, నరములపటుత్వము, పుష్టి కలిగించును. స్త్రీలబుతు బాధలు, నెప్పి నష్టసంతానము మాన్పి సంతానము కలిగించును.
శాస్త్రీయమైన ఆయుర్వేదౌషధములు లభించును
జింగరాడ్డి వైద్య శాల
పెద్దపల్లి సెమ్మలు (ఉత్తర) పూర్వగోదావరి జిల్లా

నేటి రాత్రి నేటి రాత్రి
అంజలీ ప్రొడక్షన్స్:
సువర్ణసుందరి
(తెలుగులో క్రొత్త ప్రింటు)
తా: అంజలి, నాగేశ్వరరావు, గుమ్మడి, రేలంగి.
కమల్-చాదర్ఘాట్
ఆటలు: 2-15, 6-00, 9-30.

4వ సంయుక్త వారం
శ్రీ హరిహర మూవీస్ వారి:
తల్లి బిడ్డలు

తా: కృష్ణకుమారి, రాజశ్రీ, హేమలత, నాగయ్య లింగమూర్తి, హరనాథ్, శివరావు, మీనాకుమారి.
దర్శకత్వం: పి. ఎస్. శ్రీనివాసరావు.
సంగీతం: బి. శంకరరావు (హైద్రాబాద్)
దిల్‌షాద్-హైద్రాబాద్ రాజేశ్వర్-సికింద్రాబాద్
ఆటలు: 2-45, 6-00, 9-30.
—యస్. యన్. ఎ. పి. విడుదల.



హైద్రాబాద్-ఎ

సోమవారం ఏప్రిల్ 29
405.4 మీ (740 కిలో సై)
ఉ॥ 6-30 సుప్రభాత్ కార్యక్రమము 6-40 ఆ॥-వా॥, 6-45 భక్తిరంజని: శ్రీశైల మల్లికార్జున సుప్రభాతం 6-55 సూక్తిముక్తావళి 7-00 తె-వా, 7-15 ప్రస్తుతాంశము, 7-20 వి. ఎస్, అగ్నినారాయణన్ 8-00 ఆ॥-వా, 8-15 దేశభక్తి పాటలు, 8-30 ప్రభావతి ముత్రిఫ్: ఖయాల్ 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడ నుండి రిలే) 1-00 అంధాని మాస్యూస్: వయొలిన్ శంకర్‌రావ్: సితార్ 1-30 లలిత్ సంగీత్: ఎస్. రాజేశ్వరరావు, పి. శీల 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 సైదరాబాద్ విలలె, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాద్ విలలె, 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు 6-20 సర్గం హిందీలో కదంబ కార్యక్రమము 7-00 తె-వా 7-15 భ్వామీ గీత్ 7-30 హైద్రాబాద్ విలలె, 8-55 ప్రస్తుతాంశం, 9-00 ఆ॥-వా, 9-15 ఉ-వా, 9-30 జానపద గేయాలు 9-45 స్వాతి తిరునాళ్ సంగీత మాగజైన్ కార్యక్రమము (విజయవాడ నుండి రిలే), 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైద్రాబాద్-బి

89.42 మీ (3355 కిలో సై)
ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె 7-45 ప్రసార సమాప్తి.
49.02 మీ (6120 కిలోసై)
8-00 హైద్రాబాద్ ఎ వలె, 9-00 ప్రసార సమాప్తి.
42.02 మీ (7140 కిలోసై)
మ॥ 12-30 హైద్రాబాద్ ఎ వలె, 2-00 వాతావరణ సూచన, వి. ఎస్. లక్ష్మీనారాయణన్ 2-30 ప్రసార సమాప్తి.
60.12 మీ (4990 కిలోసై)
సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 టి. టి. సీత. వి. బి. కనకదుర్గ; వయొలిన్ ఎ. వెంకటేశ్వరరావు: మృదంగం 8-55 హైద్రాబాద్ ఎ వలె, 9-15 (ఢిల్లీనుండి రిలే), 9-30 హైద్రాబాద్ ఎ వలె, 10-35 వాతావరణ సూచన, జనగణమన ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)
ఉ॥ 6-30 సుభోదయం, 6-35 సారవిశేషాలు, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 నేటివిశేషం 7-20 చతురంగం కదంబ కార్యక్రమము, 7-30 అన్నవరపు రామస్వామి వయొలిన్ 8-00 ఆ॥-వా. 8-15 దేశభక్తి పాటలు, (హైద్రాబాద్ నుండి రిలే), 8-30 హైద్రాబాదు ఎ వలె, 9-00 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 అన్నవరపు రామస్వామి: వయొలిన్ 1-30 భారత దేశము-వైనాభూతము రూపకము, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 సంగీత సభేరి (హైద్రాబాద్ నుండి రిలే), 8-55 ప్రస్తుతాంశం, 9-00 ఆ॥-వా, 9-15 ఢిల్లీనుండి రిలే, 9-30 ఆంధ్రదేశపు జానపద గేయాలు (హైదరాబాద్ నుండి రిలే), 9-45 స్వరతరంగిణి సంగీత మ్యాగజైన్ కార్యక్రమము 10-30 ఆ॥ వా, 10-35 వాతావరణ సూచన, జనగణమన ప్రసారసమాప్తి.

మే 12 న డివిజనల్ అకౌంటెంట్‌ల సమావేశం

నంద్యాల్, ఏప్రిల్ 27
ఆంధ్రప్రదేశ్ డివిజనల్ అకౌంటెంట్‌ల సంఘం కార్యవర్గ సమావేశం మే నెల 12 వ తారీఖున విజయవాడలో జరుగనున్నది.

వారఫలములు

శ్రీమదాచార్య రఘునాథ చక్రవర్తి

28-4-1963 ఆదివారము నుంచి 4-5-1963 శనివారము వరకు

గ్రహగతి: మేషములో రవి - వృషభములో బుధుడు - కర్కాటకములో కుజ, రాహువులు - మకరములో శని, కేతువులు - మీనములో గురు, శుక్రులు - మిధున, కర్కాటక, సింహ, కన్యలో చంద్రుడును సంచరించెదరు.

మేషం:

అశ్విని, భరణి, కృత్తిక 1 పాదము

ఈవారము లాభముతో ప్రారంభించి ధనప్రాప్తితో అంతమౌతుంది. లాభప్రదమైన కాలము. ఐశ్వర్యము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కాని కలహము, స్థానచలనము, వైరము, శత్రుభీతి, దుఃఖము సంప్రాప్తమవుతవి. 28, 29, 4 తేదీలు మంచివి. అశ్విని - యత్నీకృత కార్యాలస్యము. 1 బంధుదర్శనము శరీరశ్రమ. భరణి- ధనవిషయమై ప్రయత్నము. 2 ఇష్టమిత్ర గోష్ఠి మంద వ్యవహారములు. కృత్తిక - నూతన వ్యాపార ప్రయత్నము. 28 ఇష్టమిత్ర గోష్ఠి అరణ్యవస్తుప్రాప్తి. 3 బంధుదర్శనము మృదుమధుర పదార్థ భక్షణము.

వృషభం:

కృత్తిక 2, 3, 4 పాదములు, రోహిణి, మృగశిర 1, 2 పాదములు

ఈవారము వ్యయతో ప్రారంభమై నష్టముతో అంతమౌతుంది. సౌఖ్యప్రదమైన కాలము. సంతోషము ఎడతెగకుండా ఉంటుంది. లాభముద్విగుణీకృతముగా ఉంటుంది. కానికలహము, నిరర్థక పరిస్థితి, కుటుంబపీడ, విడువని వ్యయము సంప్రాప్తమౌతవి. 29, 30, 1 తేదీలు మంచివి. రోహిణి - యత్నకార్యదీక్ష. 28 బంధుదర్శనము ధననిక్కచ్చి. 3 ఇష్టమిత్ర గోష్ఠి సీటికి సంబంధించిన వస్తులాభము. మృగశిర- వ్యాపారాది ఉద్యోగ మూలక ధనలాభము. 29 ఇష్టమిత్రగోష్ఠి కార్యాటంకము 3 బంధుదర్శనము నాటకములు, సినిమాలు చూచుట.

మిథునం:

మృగశిర 3, 4 పాదములు.
ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదములు

ఈ వారము సుఖముతో ప్రారంభమై అనారోగ్యముతో అంతమవుతుంది. ఆరోగ్యము ఒకవంక - అనారోగ్యము ఒక వంక ఉంటూ ఉంటవి. హాని, ధన నష్టము, కలహము, అవమానము, విడువనివ్యయము, దుఃఖముసంప్రాప్తమవుతవి. 2, 3 తేదీలుమంచివి. ఆర్ద్ర- నూతన కార్య నిర్మాణము. 29 బంధుదర్శనము సుఖభోజనము 4 ఇష్టమిత్ర గోష్ఠి కేళి లోలత్వము. పునర్వసు - స్వప్రజ్ఞాకార్యాలోచనము. 29 బంధుదర్శనము సత్పురుష సహవాసము. 4 బంధుదర్శనము మతిమరపు.

కర్కాటకం:

పునర్వసు 4 వ పాదము, పుష్యమి, ఆశ్లేష.

ఈవారము వ్యయముతో ప్రారంభమయి లాభముతో అంతమౌతుంది. సంతోషప్రదమయిన కాలము. కార్యములు జయప్రదముగా నెరవేరుతవి. స్త్రీలాభము సమకూరుతుంది. సంతానయోగక్షేమములు మేలుగా ఉంటవి. కాని ఇనుమడించిన భీతి, దండుగలు, ఖేదము సంప్రాప్తమవుతవి. 4 వ తేదీ మంచిది. పుష్యమి - అకారణ శత్రుత్వము. 30 బంధుదర్శనము అమితాహార భక్షణము. ఆశ్లేష - విచిత్రవస్తులాభము. 1 ఇష్టమిత్రగోష్ఠి బద్ధకము.

సింహం:

మఖ, పుబ్బ, ఉత్తర 1 పాదము

ఈవారము ప్రమోదముతోప్రారంభమై వ్యయముతో అంతమౌతుంది. సుఖప్రదమైన కాలము. సంతోషము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. శత్రువులు నశించిపోతారు. కాని దరిద్ర దశ, సంతాపము, ఇనుమడించిన హాని, భీతి సంప్రాప్తమవుతవి. మఖ - వ్యవసాయములయందు ఆసక్తి. 1 బంధుదర్శనము పుణ్యకార్యాచరణ. పుబ్బ - క్రయవిక్రయ మూలక ధనలాభము. 2 ఇష్టమిత్ర గోష్ఠి విచిత్ర వస్తు సందర్శనము ఉత్తర - మిత్రజన వశ కార్యానుకూలత. 28 ఇష్టమిత్ర గోష్ఠి విత్త వార్తలను వినుట. 2 బంధుదర్శనము సంఘములో గౌరవము.

కన్య:

ఉత్తర 2, 3, 4, పాదములు, హస్త, చిత్త, 1 2 పాదములు.

ఈ వారము లాభముతో ప్రారంభమయి సుఖాంతమౌతుంది. ఇయప్రదమయిన కాలము. లాభము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. ఆరోగ్యము మేలుగా ఉంటుంది. కాని కార్యవిఘ్నములు, ఇనుమడించిన క్లేశము, అనారోగ్యము, పీడ సంప్రాప్తమవుతవి. 28, 29 తేదీలు మంచివి. హస్త - ఆకస్మిక రాజసన్మానము. 28 బంధుదర్శనము ధన వ్యవహారములో ఆలోచన. 3 ఇష్టమిత్ర గోష్ఠి ప్రియవస్త్ర ధారణ చిత్త - మిత్రజన సహాయము. 29 ఇష్టమిత్రగోష్ఠి అన్యసహాయాపేక్ష. 3 బంధుదర్శనము నాట్య దర్శనము,

తుల:

చిత్త, 3, 4 పాదములు, స్వాతి విశాఖ 1, 2, 3 పాదములు.

ఈ వారము వ్యాకులత్వముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. సంతోషప్రదమయిన కాలము. కాని విరోధము, ధననష్టము, హాని, క్లేశము, ద్విగుణీకృత అనారోగ్యము, దుఃఖము సంప్రాప్తమౌతవి. 29, 30, 1 తేదీలు మంచివి. స్వాతి - స్వాధికారాభివృద్ధి. 29 బంధుదర్శనము ధనలాభము. 4 ఇష్టమిత్రగోష్ఠి చిత్రవస్త్ర ధారణ. విశాఖ - ప్రయత్నముతో కార్యసాధనము. 29 బంధుదర్శనము ధనలాభము. 4 బంధుదర్శనము అన్యస్థల నివాసము.

వృశ్చికం:

విశాఖ 4 వ పాదము, అనూరాధ, జ్యేష

ఈవారము వ్యయముతో ప్రారంభమయి ప్రమోదముతోఅంతమౌతుంది. శత్రువులు నశించిపోతారు. సంపద ద్విగుణీకృతముగా ఉంటుంది. సుఖము కూడా ద్విగుణీకృతముగా నేడుతుంది. కాని సంతాపము. విడువనివ్యయము. వ్యసనము సంప్రాప్తమౌతవి. 2, 3 తేదీలు మంచివి. అనూరాధ - వాంచకు లయిన మిత్రులవల్ల మోసము. 30 బంధుదర్శనము అప్రియ వార్తాశ్రవణము. జ్యేష్ఠ-ఆత్మబంధువైపమ్యము 1 ఇష్టమిత్రగోష్ఠి మనోవైకల్యము.

ధనుస్సు:

మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పాదము

ఈవారము లాభముతోప్రారంభమై లాభముతో అంతమౌతుంది. శుభప్రదమైన కాలము. ఆభరణప్రాప్తి యుండగలదు. కాని హాని, భీతి, పోరాటము, చిత్తచాంచల్యము. విడువని వ్యయము సంప్రాప్తమవుతవి. 28, 29, 4 తేదీలు మంచివి. మూల-రాజకీయ వ్యవహారభీతి, 1 బంధుదర్శనము పుణ్యకథా శ్రవణము. పూర్వాషాఢ - రాజకీయ వ్యవహారాటంకము. 2 ఇష్టమిత్ర గోష్ఠి చపలత్వము. ఉత్తరాషాఢ - రాజకీయ వ్యవహార జయము. 29 ఇష్టమిత్రగోష్ఠి ఘనకార్య ప్రయత్నము. 2 బంధుదర్శనము దేవతాభక్తి.

మకరం:

ఉత్తరాషాఢ 2, 3, 4 పాదములు శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదములు

ఈవారము ధనప్రాప్తితో ప్రారంభమైవ్యాకులతముతో అంతమౌతుంది. సౌఖ్యప్రదమైన కాలము. కాని దరిద్రదశ లోపులచూపులో చులకనయగుట, కలహము, ద్విగుణీకృత భీతి, ద్విగుణీకృత ఆపద సంప్రాప్తమవుతవి. 28, 29, 30, 1 తేదీలు మంచివి. శ్రవణం- రాజకీయ వ్యవహార జయము. 28 బంధుదర్శనము ధన విషయమై ప్రయత్నము. 3 ఇష్టమిత్రగోష్ఠి సత్కథాశ్రవణము. ధనిష్ఠ - యత్నీకృతకార్యసాధనము. 29 ఇష్టమిత్రగోష్ఠి సాహసకార్యాచరణము. 3 బంధుదర్శనము జ్యోతిష విద్యాప్రసంగము.

కుంభం:

ధనిష్ఠ 3, 4 పాదములు, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పాదములు,

ఈవారము నష్టముతో ప్రారంభమై వ్యయముతో అంతమౌతుంది. శుభప్రదమైనకాలము, అదృష్టము కలిసి వస్తుంది. లాభము ద్విగుణీకృతముగా ఉంటుంది. సంపద అవిచ్ఛిన్నముగా ఉంటుంది. సుఖము ఎడతెగకుండా ఉంటుంది. కాని క్లేశము, శోకము సంప్రాప్తమవుతవి. శతభిషం - సంగీత సాహిత్య సరసల్లాపములయందు ఆసక్తి. 29 బంధుదర్శనము రాజజన సల్లాపము, 4 ఇష్టమిత్రగోష్ఠి కేళివిలాసము, పూర్వాభాద్ర - మిత్రజనసల్లాపము, 29 బంధుదర్శనము శాస్త్రప్రసంగము, 4 బంధుదర్శనము సంగీత సరసల్లాపములు.

మీనం:

పూర్వాభాద్ర 4 వ పాదము, ఉత్తరాభాద్ర, రేవతి.

ఈ వారము అనారోగ్యముతో ప్రారంభమై లాభముతో అంతమౌతుంది. లాభప్రదమైన కాలము. సుఖము ఎడతెగకుండా ఉంటుంది. ఆరోగ్యము బాగుంటుంది. కాని త్రిప్పట, హాని, భీతి. విడువని వ్యయము, వైకల్యము సంప్రాప్తమవుతవి. 2, 3, 4 తేదీలు మంచివి. ఉత్తరాభాద్ర - ఆకస్మికధనవ్యయము 30 బంధుదర్శనము అధికవ్యయము. రేవతి - కించిద్ధనలాభము. ఇష్టమిత్ర గోష్ఠి వృథా శ్రమ.

జేరుచర్లలో శేషారెడ్డి హైస్కూలు భవనాలను ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి 24వ తేదీన ప్రారంభించినప్పటి దృశ్యం. సభకు వైద్యమంత్రి శ్రీ శివరామప్రసాద్ అధ్యక్షత వహించారు.

నగరంలో బాలిక అపహరణ

హైద్రాబాద్, ఏప్రిల్ 27
గౌలీగూడా ప్రాంతంనుండి ఏడు కమైనర్ బాలికను ఎవరో అపహరించి సిట్లుఅప్జల్ గంజ్ పోలీసులు కేసురిజిస్టరు చేశారు. రెండురోజులనుండి ఈ బాలిక కనిపించడంలేదని తెలుస్తున్నది. పోలీసులు బాలికఆచూకి అన్వేషిస్తున్నారు. తనకు పెళ్ళి జరిగినట్టు ఆ బాలిక తల్లిదండ్రులకు లేఖ వ్రాసిందని తెలియవచ్చింది. అయితే తల్లి దండ్రులుచేసిన ఫిర్యాదుపై పోలీసులు కేసు రిజిస్టర్ చేసి, దర్యాప్తు జరుపుతున్నారు.

వనపర్తిలో కిండర్ గార్టన్ పాఠశాల

వచ్చే విద్యా సంవత్సరంనుండి ప్రారంభ మయ్యే సూచన

[మా ప్రత్యేక విలేఖరి]
వనపర్తి, ఏప్రిల్ 27

ఈ నెల 23వ తేదీన స్థానిక అధికార అనధికార ప్రముఖులు కొందరు జిల్లా పరిషత్తు మాధ్యమికపాఠశాలలో శ్రీ మహమ్మద్ షఫీఅధ్యక్షతనసమావేశమై వచ్చే విద్యా సంవత్సరమునుండి కిండర్ గార్టన్ ప్రాథమికపాఠశాలను స్థాపించు నిమిత్తమై ఒక అడ్‌హాకు కమిటిని యేర్పాటు చేశారు.

శ్రీయుతులు యం. వీరయ్య అడ్వొకేట్ అధ్యక్షులుగను. యం. జగన్నాథరెడ్డి (సమితి అధ్యక్షుడు) ఉపాధ్యక్షుడుగను, బాల్ రెడ్డి అడ్వొకేట్ కార్యదర్శిగను, రాంకిషన్ రావు పట్వారి సహాయకార్యదర్శిగను, కె. రామారెడ్డి కోశాధికారిగను యెన్నుకోబడినారు. వీరేగాక శ్రీయుతులు కె. ముత్యాల్ రెడ్డి అడ్వొకేట్, మహమ్మద్ షఫీ (బహుళార్థ సాధకోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు) ఆర్. నారాయణరెడ్డి (వర్తక సంఘాధ్యక్షుడు), యన్. శంకరయ్య, మున్సిపల్ అధ్యక్షుడు డా॥ బాలకిష్టయ్య అడ్‌హాకు కమిటీ సభ్యులుగ యెన్నుకోబడినారు.

సమావేశంలో శ్రీయుతులు యం. వీరయ్య అడ్వొకేట్, యం. జగన్నాథరెడ్డి (సమితి అధ్యక్షుడు చెరి నూరు రూపాయలు విరాళం ప్రకటించారు. సమావేశంలో పాల్గొన్న వారు దాదాపు 60 మంది విద్యార్థులు యీ సంవత్సరం పాఠశాలలో చేరవచ్చునని అభిప్రాయ పడ్డారు. ప్రస్తుతానికి శిశు తరగతికాక 1,2,3 తరగతులను కూడ ప్రారంభించాలని అందుకై సుశిక్షితులైన ఉపాధ్యాయులను నియమించాలని కన్వీనర్ శ్రీ బాల్ రెడ్డి వెలిబుచ్చిన అభిప్రాయంతో పలువురు యేకీభవించుటేగాకతాముఅన్నివిధాల సహకరిస్తామని హామీలిచ్చారు.

అన్ని రకాల అధునాతన నమూనాలలో కొత్త స్టాకు వచ్చింది
పెళ్ళిళ్లకు చీరలు
దర్శించండి:
తుంగ సత్తయ్య
బట్టల వర్తకులు
సుల్తాన్ బజారు, కోఠి, న్యూ శాహ్‌మహల్ హోటల్ ఎదురుగా
హైద్రాబాద్ (ఆం. ప్ర.)

ప్రకటన
ఆలిండియా హ్యాండ్ లూమ్ బోర్డుచే సేలంనందు ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సెరికల్చరలోనీలో హ్యాండ్ లూమ్ సెరికల్చరలో డిప్లొమా కోర్సు కొత్త టరమ్‌ను 1-7-1963న ప్రారంభించబడును.
ఇది 3 సం॥ కోర్సు ప్రవేశమునకు కావలసిన విద్యాయోగ్యతలు: సెకండరీ స్కూల్ ఫైనల్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, లెక్కలు, ఇంగ్లీషు సబ్జెక్టులతో మెట్రిక్యులేషన్ లేక సమానమైన పరీక్ష. ఆంధ్రప్రదేశ్‌నుండి 12 మంది అభ్యర్థులకు ప్రవేశం గలదు. నేత పని వారసత్వంగలవారికి ప్రాధాన్యత యివ్వబడును. ఎన్నికయిన అభ్యర్థులు నెలకు రు. 60/- స్టయిపండ్ పొందగలరు.
ఇందుకుగాను ఏర్పాటుచేసిన కమిటీచే ఎన్నిక జరుపబడును. ఉద్దేశ్యముగల అభ్యర్థులు తమ దరఖాస్తులను డైరెక్టర్ హ్యాండ్ లూమ్స్ హైద్రాబాద్‌కు 5-5-1963 లోపు పంపవలెను. దరఖాస్తులు దిగువ వివరములను కలిగియుండవలెను.
1. అభ్యర్థి పేరు మరియు అడ్రసు.
2. విద్యాయోగ్యతలు: సర్టిఫికేట్ కాపీలను జతపరచవలెను.
3. నేత వారసత్వము అయినది, కానిది
4, నేత పరిశ్రమలో ప్రయోగాత్మకమైన అనుభవము పొందుట లేనిది
5. సంబంధించిన ఏవైన వివరములు.
డైరెక్టర్ ఆఫ్ హ్యాండ్ లూమ్స్
హైద్రాబాద్ : ఆంధ్రప్రదేశ్

అద్భుతమైన 6వ సంయుక్త వారం

సంగీతం: ఎస్. రాజేశ్వరరావు
తా॥ నాగేశ్వరరావు, సావిత్రి, కృష్ణకుమారి, ఇ. వి. సరోజ, రేలంగి, గుమ్మడి, పద్మనాభం, సూర్యకాంతం.
దీపక్ హైద్రాబాద్ — ఆటలు: 2-30, 6-00, 9-30.
అంజలి సికింద్రాబాద్ — ఆటలు: 2-30, 6-15, 9-30.

13 వ వారం
"రాజేంద్రకుమార్" నటనా కౌశలమును చూచి ఆనందించండి.
ఒ. పి. రల్హన్స్: గెహరాదాగ్
నిర్మాత మరియు దర్శకుడు: ఒ. పి. రల్హన్
సంగీతం: రవి
తా॥ రాజేంద్రకుమార్, మాలాసిన్హా, ఉషాకిరణ్, మదన్‌పురి, సుందర్, రాగిణి.
జహ్రూద్ మహల్-(పూర్తి ఏర్‌కండిషన్) హైద్రాబాద్
ఆటలు: 2-30, 6-30, 9-30
మరియు టి బర్టీ—నాందేడ్.
1-5-63 నుండి రీగల్—వారంగాబాద్.
—శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల

NAV KETAN'S
Tere Ghar ke Samne

నేటి రాత్రి నేటి రాత్రి
నటనాపటుత్వమును ప్రేక్షకులు చక్కగ్రహించగా పొగడుచున్నారు శ్రావ్యమైన సంగీతముతో ఆహ్లాదకరమైన సన్నివేశములుగల చిత్రం.
నవకేతన్ సమర్పించు:
తేరేఘర్ కే సామ్నే
రచన, దర్శకత్వం: విజయానంద్. నిర్మాత: దేవానంద్ సంగీతం: ఎస్. డి. బర్మన్.
తా: దేవానంద్, నూతన్, ప్రవీణ్ చౌదరి, రషీద్ ఖాన్, హరీంద్రనాథ్ ఛట్టోపాధ్యాయ, ప్రతిమాదేవి, రాజేంద్రనాథ్, ఓంప్రకాశ్.
లిబర్టీ బషీర్‌బాగ్ — ప్రకాశ్ ముగల్‌ఘాట్ — మనోహర్ సికింద్రాబాద్
నేడు 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30.
మధ్యాహ్న ఫిలిమోత్సవములో గం॥ 10-00 నుండి 1-00 గం. మరియు ఆటల ప్రదర్శనములయందు అదనార్థము ఉచితం.
—శ్రీబాలాజీ పిక్చర్స్ రిలీజ్.

ఉ॥ 11-30 గం.
ప్రత్యేక ఆట.
బండ రాముడు
(తెలుగు)
తారలు: ఎస్. టి. రామారావు, సావిత్రి, రేలంగి, రాజనాల, సూర్యకాంతం, రమాదేవి.
ప్రభాత్ హైద్రాబాద్

నేడే చూడండి
కళాప్రపూర్ణ థియేటర్స్:
ఇరుగు పొరుగు
తా: ఎస్. టి. రామారావు, జానకి, కృష్ణకుమారి, గుమ్మడి, రేలంగి.
జగత్ హైద్రాబాద్, హైద్రాబాద్.
ఆటలు: 2-15, 6-15, 9-30.

విందు

నీ మిత్రులు, బంధువులు, వ్యాపార సహాయులు, లేక ముఖ్యమైన వ్యాపారుల విందు భోజనములకు

టీ పార్టీ లంచ్ లేక డిన్నర్

విదేశీ ఎ-లా-కార్టీ, తాండూరి, మొగలై డిషెస్, స్నాపీస్నాక్స్, ఐస్ క్రీమ్స్‌తో

మెయిన్ రెస్టారెంట్ లోపల ముచ్చటగా సౌకర్యముగా యేర్పాటు చేయబడిన ప్రదేశమున లేక అందమైన వ్యాపిస్లు మరియు బూత్స్‌తో నిర్మింపబడిన లాన్ గార్డెన్‌లో ఆహ్లాదకరముగా విందు భోజనముల ఏర్పాటు చేసుకోవచ్చును.

అత్యంత సరసమైన ధరలకు శ్రేష్ఠమైన ఇండియన్ వైన్స్ లిక్కర్స్ లభించును.

నిపుణతగల నర్వీసు

3-ఏసెస్

రెస్టారెంట్ అండ్ బార్

(విక్కాజీస్ హోటల్‌లో)

అబిడ్ రోడ్ ఫోన్: 35542 హైద్రాబాద్

ఇన్ ఫెన్ టోస్

సమర్పించు

గీత్ హమారి — జీత్ తుమారి

రు. 100/- నగదు బహుమతితో

నేడు మరియు ప్రతి ఆదివారం ఉ॥ 9-00 గం:

రేడియో సిలోన్‌లో 25 మరియు 31 మీటర్ బ్యాండ్స్‌పైన.

హైద్రాబాద్ కెమికల్ అండ్ ఫార్మస్యూటికల్ వర్క్స్ లిమిటెడ్: హైద్రాబాద్‌చే నిర్వహించ బడుచున్నది. A. A.

6 వ మహత్తర సంయుక్త వారం

శాస్త్రీయ మైన పాటలు:

"జో చాహాకియ నో నిభానా పడేగ....."

"పాస్ చూ లేన్ దో పూలోంకో ఇనాయత్ హోగి....."

మున్నగు మరో 8 పాటలు గలవు.

పుష్ప పిక్చర్స్ వారి:

తాజ్ మహల్ (ఈస్టుమన్ కలర్)

తా॥ బీనారాయ్, ప్రదీప్ కుమార్, నిణ, బాలా, రహమాన్, జీవన్ ముఠాద్, మినోముంతాజ్. హెలెన్.

దర్శకత్వం: ఎమ్. సాదిక్. పాటలు: సాహిర్. సంగీతం: రోషన్.

ప్రభాత్-హైద్రాబాద్ అలంకార్-సికింద్రాబాద్

నేడు 3 ఆటలు: 3-15, 6-30, 9-30 గం॥

మరియు: స్టేటు- బౌరంగాబాద్ -విజయ రిలీజ్.

4 వ సంయుక్త వారం

పరిశ్రమ అయింది!.... ఇప్పుడు తారల అభిరుచిగలదు.

బి. డి. కపూర్స్: సంగీతమయ చిత్రం.

ఏ దిల్ కిస్కో దూం

తా॥ శశికపూర్, రాగిణి, జయశ్రీగాడ్కర్, జీవన్, అమర్, హాస్యచక్రవర్తి అగా.

దర్శకత్వం: కె. మిశ్రా సంగీతం: ఎక్బాల్ ఖురేషి

రాయల్ హైద్రాబాద్ ఆటలు: 3-15, 6-15, 9-30.

మినర్వా సికింద్రాబాద్ ఆటలు: 3-15, 6-30, 9-30.

—మ్యూజికల్ ఫిల్మ్స్ విందులు.

నేడే సా॥ 2-30 కు గొప్ప విడుదల

సాగర్ టాకీస్ - హయిద్రాబాద్

చరిత్రలోని ఉత్తమ అధ్యాయంగా తెరతెరమీద చూపించబడుచున్న గాథ: మానవుని నిజమైన అద్భుతముగా చిత్రించబడినది.

పక్షిరాజాస్: బీదల పాట్లు (తెలుగు)

(లేమి సరబుల్స్)

తా: నాగయ్య, లలిత, పద్మిని, రాగిణి, రీటా.

సంగీతం: ఎస్. ఎమ్. సుబ్బయ్య అండ్ జి. అశ్వత్థామ.

దర్శకత్వం: కె. రామ్‌నాథ్.

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30.



Edited Printed and Published by N. Narotham Reddy
M. A. for the Golkonda Publication Ltd at Golkonda
Printing press Hyderabad (A. P)

మే 4న ఆర్యవైశ్య కార్యనిర్వాహకసభ

సికింద్రాబాదు, ఏప్రిల్ 27

మేనెల 4వ తేదీనాడు సాయంత్రం 6 గంటలకు శ్రీ గోలి ఈశ్వరయ్య దుకాణంలో ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య కార్యనిర్వాహక సభ జరుగుతుంది. సభ్యులందరూ హాజరు కావలసినదిగా కోరబడుతున్నారు.

హిందూ మత సంస్థల పరిశీలక సంఘ నివేదిక

పరిశీలనలో వున్నదని లోక్ సభలో కేంద్ర మంత్రి శ్రీ ఎస్. కె. సేన్

హైద్రాబాదు, ఏప్రిల్ 27

హిందూ మతాదాయ సంస్థల పరిశీలక సంఘం సమర్పించిన నివేదికపై ఆయా రాష్ట్ర ప్రభుత్వాలనుండి వచ్చిన అభిప్రాయాలను వ్యాఖ్యానాలను దృష్టిలో పెట్టుకొని నివేదికను పరిశీలించటం జరుగుతోందని కేంద్ర న్యాయశాఖా మంత్రి శ్రీ ఎ. కె. సేన్ నిన్న లోకసభలో చెప్పారు.

ఈ సందర్భంలో మద్రాసు ప్రభుత్వం తెలిపిన అభిప్రాయంలో వివిధ రాష్ట్రములలో అనుసరించ బడుతున్న మత సాంప్రదాయాలలో వున్న వ్యత్యాసాల దృష్ట్యా దేశ వ్యాప్తముగా ఒక మాదిరి చట్టాన్ని అమలు జరపాలన్న ప్రతిపాదన ఆ చరణయోగ్యంగా వుండబోదన్న భావం వ్యక్తం చేయబడినదన్నారు.

హిందూ మతాదాయ సంస్థల పరిశీలక సంఘం నివేదిక పై పంజాబ్, గుజరాత్, మైసూరు, మహారాష్ట్ర మద్రాసు రాష్ట్రాలు- కేంద్ర పాలిత ప్రాంతాలుగా వున్న ఢిల్లీ, హిమాచల ప్రదేశ్, త్రిపుర, అండమాన్, నికోబార్, దీవులు, లక్క దీవులు మినికాయ్, అమినిదివి దీవులు తమ తమ అభిప్రాయాలను వెల్లడించాయన్నారాయన. నివేదికపై అభిప్రాయాలను తెలుపని రాష్ట్రాలకు వాటి అభిప్రాయాలు తెలుపుమని కోరుతూ అర్జెంట్ రిమైండర్లు పంపబడ్డాయని కేంద్ర న్యాయశాఖ మంత్రి శ్రీ సేన్ చెప్పారు. రాష్ట్రముల నుంచి తదితరులనుంచి అభిప్రాయాలను స్వీకరించకుండానే యీ విషయంలో నిర్ణయాలు చేయటం జరుగదని ఆయన సభలో స్పష్టం చేశారు.



మహబూబ్ నగర్ జిల్లాలో సాంద్ర వ్యవసాయ పథకం అమలుకు రు. 54 లక్షలు

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 27

ఈ సంవత్సరంనుండి మహబూబ్‌నగర్ జిల్లాలో సాంద్ర వ్యవసాయ పథకం అమలుపరుస్తారని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలియవచ్చింది.

మహబూబ్‌నగర్ జిల్లాలోని 18 బ్లాకులలో ఈ పథకం అమలుపర్చడానికి 54 లక్షల రూపాయల కేటాయించారు. ప్రతి బ్లాకులో 3 లక్షల రూపాయలు వ్యయం చేస్తారు.

వివిధ బ్లాకులలోని ప్రజలు ఈ పథకాన్ని వరప్రసాదంగా భావిస్తున్నారు.

ఆర్. టి. సి. బస్ డిపో పరిస్థితులు

నిజామాబాదులో కార్మిక మంత్రికి వివరణ

(మా ప్రత్యేక విలేఖరి)

నిజామాబాదు, ఏప్రిల్ 27

నిజామాబాద్ జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ చౌటుపల్లి హన్మంతరెడ్డి, ఎం. ఎల్. రంగారెడ్డి, ఎం. ఎల్. ఏ. శ్రీ కె. వి. రెడ్డి, ఎం. ఎల్. ఏ. శ్రీ హరినారాయణలు రవాణ కార్మిక మంత్రి శ్రీ గురుమూర్తిని కలిసి ఆర్. టి. సి. బస్సులు నిజామాబాదు డిపో మరీ అధ్వాన్నంగా ఉన్నవనీ, బస్సుల రాకపోకలు సరిగా లేవనీ, ప్రయాణీకులకు చాల ఇబ్బందులు కలుగుచున్నవనీ వివరంగా విపులీకరించారు. మంత్రి రాయబారవర్గం చెప్పిన విషయములను తగు శ్రద్ధగా విని ఆర్. టి. సి. డిపోను తనఖీచేసి, ప్రజల సౌకర్యాల గురించి తగువిధముగా కృషిచేయుటకై చర్యలు తీసుకొనవలయుననీ అధికారులతో చెప్పినట్లు తెలుస్తున్నది. మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తిని వీడి కర్మాగారాల తరఫున ఒక రాయబారవర్గం శ్రీ బన్సీలాల్ పటేలు (దోమకొండ) నాయకత్వాన కలసి కర్మాగారాల పరిస్థితులను వివరించారు. జిల్లా బీడి మజ్దూర్ సంఘ నాయకులు యం. యల్. ఏ. శ్రీ జి. రాజారాం, శ్రీ అనంతరెడ్డి కార్యదర్శి, శ్రీ శీతరాలు కార్మికుల కష్ట సుఖములను విన్నవించుకొని ఒక మెమోరాండం సమర్పించారు. ఆర్. టి. సి. స్టాఫ్ ప్రతినిధులుకూడ మంత్రితో కలిసినారు.

పట్టణంలో చక్కెర సరఫరా పరిస్థితి

నిజామాబాద్ జిల్లాకు 3 వేల చక్కెర బస్తాలు అమ్మటానికి జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు ఇచ్చారు. నిజామాబాద్ పట్టణములోని నీధులయందు చక్కెర అమ్మకానికి దుకాణములు ఏర్పాటు చేయబడినవి. చక్కెర కంట్రోలు ధర అందుబాటులో ఉండుటకు తగుచర్యలు తీసుకొనుచున్నారు. గత వారం నిజామాబాదులో కంట్రోల్ ధరకు చక్కెర దొరుకుట దుర్లభముగా ఉండెను. —....

చెకొస్లవేకియాకు 8 లక్షల టన్నుల ముడిఇనుము

1963-64 లో యెగుమతి చేయుటకు స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ నిర్ణయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27

స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్, చెకొస్లవేకియాకు 1963 ఏప్రిల్ నుంచి 1964 మార్చివరకు 8 లక్షల టన్నుల ముడి యినుము (యినుపరాయి) యెగుమతి చేయ నిశ్చయించింది. ఈ సందర్భంలో నిన్న జరిగిన వాణిజ్య ఒప్పందంపై చెకొస్లవేకియాలోని మెటలిమెక్సు సంస్థ తరఫున డా॥ హుసేక్, స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ తరఫున కార్పొరేషన్ అధ్యక్షులు శ్రీ సి. యం. పునాచా ప్రభృతులు సంతకాలు చేశారు.

ఈ వాణిజ్య ఒప్పందం కుదుర్చుకొనుటకై ఉభయ వాణిజ్య సంస్థల తరఫునజరిగినసంప్రదింపులలోపాల్గొన్న చెకొస్లవేకియాప్రతినిధివర్గానికి-మెటలిమెక్సు విదేశీ వాణిజ్య సంస్థ ఉపాధ్యక్షులు డా॥ ఎల్. హుసేక్ నాయకత్వం వహించారు. స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ తరఫున శ్రీ సి. యం. పునచా పాల్గొన్నారు. చెకొస్లవేకియానుంచి యీ ప్రతినిధివర్గం యీ నెల 10న భారతదేశానికి విచ్చేసింది.

భారతదేశంలో ముడియినుము భారీయెత్తున ఖరీదుచేసే దేశాలలో మొదటి రెండు స్థానాలు వరుసగా జపాన్, చెకొస్లవేకియా దేశాలకు సంక్రమిస్తాయి. భారతదేశం నుంచి చెకొస్లవేకియా నిరుడు వరుసక్రమంలో 6.7 లక్షల టన్నుల ముడియినుమును దిగుమతి చేసుకొన్నది.

బాన్సువాడప్రాంతంలో వడగండ్ల వర్షం

(మా ప్రత్యేక విలేఖరి)

బాన్సువాడ, ఏప్రిల్ 27

ఈ నెల 24వ తేదీ సాయంత్రము నిజామాబాద్ జిల్లాలోని బాన్సువాడ మరియు పరిసర గ్రామాలందు వడగండ్ల వర్షంచే పరిపయిరుకు విపరీత నష్టం వాటిల్లినది. ప్రభుత్వాన్ని, జిల్లా కలెక్టర్‌ను వడగండ్ల వర్షముకు గురి అయిన ప్రాంతము రైతులకు తగు సహాయము చేయవలయునని రైతులు కోరుతూ ఉన్నారు.

ఆవకాయ పేరుతో బ్రాందీ దొంగరవాణా

అప్జల్‌గంజ్‌లో ఒకవ్యక్తి అరెస్టు

హైదరాబాద్, ఏప్రిల్ 27

ఆవకాయ పేరుతో మైసూరు, పూనాకు పంపించడానికి ప్రయత్నించిన త్రిస్టార్సు బ్రాందీ సీసాలు 16 గల పార్సెల్స్‌ను అప్జల్‌గంజ్ పోలీసులు పట్టుకున్నారు.

50 ఏళ్ళ వయస్సుగల బాలయ్య అనువ్యక్తిని పోలీసులు ఈ సందర్భములో అరెస్టు చేశారు.

ఈ బాలయ్య పూర్వం పెట్రోలు వ్యాపారం చేసే వాడని తెలుస్తున్నది.

ఒక లారీ ద్వారా ఈ బ్రాందీ సీసాల పార్సెల్స్‌ను పంపించడానికి ప్రయత్నం జరిగింది. అయితే ఆ లారీ ట్రాన్స్‌పోర్టు కంపెనికి అనుమానం కలిగి పోలీసులకు రిపోర్టు చేశారు.

సబ్ ఇన్‌స్పెక్టరు రఘువీర్‌సింగ్ తడబడమే ఆ స్థలానికి వెళ్ళి వాటిని జప్తుచేసుకున్నారు. ఈ బ్రాందీ సీసాలను విస్కెట్ డబ్బాలలో ప్యాకు చేశారు.

పోలీసులు ఈ విషయమై దర్యాప్తు చేస్తున్నారు.

భారత మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడే స్వదేశానికి ప్రయాణం

బెర్లిన్, ఏప్రిల్ 27

భారత ఉక్కు, భారీపరిశ్రమలశాఖ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం జర్మనీలో వారం రోజులపాటు పర్యటించుట కయి నిన్న యిక్కడికి విమానములో విచ్చేశారు. ఆయన యిక్కడ గడిచే కాలములో 2 రోజులపాటు పశ్చిమ బెర్లిన్‌లో పర్యటించి బెర్లిన్ నగరాన్ని విభజిస్తూ నిర్మించబడ్డ గోడను, ఫ్యాక్టరీలను సందర్శించి నగరములో విద్యనభ్యసిస్తున్న భారతీయ విద్యార్థులను కలుసుకొంటారు. భారతమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం గత సోమవారంనాడు పశ్చిమ జర్మనీకి వచ్చారు. రూర్కేలా ఉక్కు పరిశ్రమ ఇతోధికంగా అభివృద్ధి చేయుటకు పశ్చిమ జర్మనీ యివ్వతలచిన 400 మిలియన్ మార్కుల ఆర్థిక ఋణసహాయపు ఒప్పందంపై సంతకం చేయుటకే ఆయన పశ్చిమ జర్మనీకి వచ్చారు.

బాన్ నగరము నుంచి నిన్న బెర్లిను బయలుదేరే ముందు ఆయన ఎస్‌కు చెందిన కృప్ ఉక్కు ఇనుము సంస్థ అధిపతులకు అతిథిగా వున్నారు. ఆ సంస్థకు చెందినరైల్వే లోకోమోటివులు, డీసెల్ యిం జన్లు, రైల్వేవాగనులు తయారుచేయుపరిశ్రమలనుతనిఖీ చేశారు. భారత ఉక్కు భారీపరిశ్రమల శాఖల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం బెర్లిన్‌నుంచి ఢిల్లీకి ఆదివారమునాడు బయలు దేరుతారు. ——

పెద్దకొడప్‌గల్ రెవిన్యూ సర్కిల్ గ్రామాల్లో వడగండ్ల వర్షం

వేలాదిరూపాయల ఆస్తి నష్టం

మద్నూరు, ఏప్రిలు 27

మద్నూరు తాలూకాలోని పెద్దకొడప్‌గల్ గ్రామంలోఈనెల 19వతేదిలో భయంకరమైన వడగండ్లవర్షం కురిసి వరిపంటలు, పీడీలఆకులకు విపరీతమైన నష్టం సంభవించినదని వర్తమానమందినది. చెట్లుకూడా విరిగిపోయినాయి. కొడపగల్ రెవిన్యూ సర్కిల్‌కు చెందిన గ్రామాలకు వడగండ్లవర్షంవల్లకొన్ని వేలరూపాయలు నష్టం సంభవించినట్లు వార్త.మద్నూరు పంచాయత్ సమితి అధ్యక్షులు శ్రీ నాగనాథమ్మెహారు మరియు తహసీలుదారులు ప్రతిగ్రామమునకువెళ్ళి దర్యాప్తు చేయుచున్నారు.

ఇంతటి ఘోరమైన వడగండ్లవర్షం ముందెన్నడూ కని వినీ ఎరుగలేదని గ్రామ వృద్ధులు అంటున్నారు. ప్రభుత్వమును ఈప్రాంతము రైతులు తగురీతి సహాయము చేయవలయునని అభ్యర్థిస్తూఉన్నారు.

డా॥ కొలచర్ల సీతారామయ్య హైద్రాబాదుకు రాక

బేగంపేట విమానాశ్రయంలో ఘనస్వాగతం

హైద్రాబాదు, ఏప్రిల్ 27

భారతదేశంలో జన్మించిన రష్యన్ సైన్సిస్టుడా॥ కొలచర్ల సీతారామయ్య కృష్ణాజిల్లాలోని తమ స్వగ్రామమైన ఉయ్యూరుకు వెళ్లుటకై ఢిల్లీనుంచి విమానంలో నిన్న యిక్కడకు రాగా, ఆయనకు బేగంపేట విమానాశ్రయములో ఘనస్వాగత మివ్వబడినది. విమానాశ్రయానికి వచ్చిన వారిలో రష్యన్ శాస్త్రజ్ఞుని తల్లి (82సం॥లు) పెద్ద సోదరుడు కలరు.

డా॥ సీతారామయ్య తన తల్లి పాదాలకు ప్రణమిల్లిన అనంతరం తన పెద్ద సోదరుని భారతీయ సాంప్రదాయానుసారంగా కౌగలించుకొన్నారు. 42 యేండ్ల తర్వాత యీ యిద్దరు ఒకరి కొకరు మొదటిసారి చూచుకొన్నారు. ఆ సమయంలో ఉభయుల చెక్కిళ్లు కన్నీటి ధారలతో నిండినవి. రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ, యితర సంస్థల తరఫున డా॥ సీతారామయ్యకు పుష్పమాలాలంకృతుని చేయటం జరిగింది.

డా॥ సీతారామయ్య వయస్సు 63 సంవత్సరాలు.

విదేశంలో ఉన్నత విద్యను అభ్యసించుటకై 42 యేండ్ల క్రితం ఆయన భారతదేశం నుంచి వెళ్లారు. చికాగో యూనివర్సిటీలో ఫిజికల్ కెమిస్ట్రీలో ఎం. ఎస్సీ డిగ్రీని తీసుకున్న తర్వాత 1931 లో రష్యాకు వెళ్లారాయన. డా॥ సీతారామయ్య 1936 లో సోవియట్ పౌరసత్వం పొంది మాస్కోలో

సెంట్రల్ రైల్వే

టెండర్ నోటీసు

మోమినాబాద్ లీడర్ రైల్వే స్టేషన్‌వద్ద 15-5-1968 నుండి రెండు సంవత్సరములు స్టైపల్ స్టాండ్ నడుపుటకు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు రిజిస్టర్డుపోస్టు తిరుగు రసీదు ద్వారా డివిజనల్ సూపరింటెండెంట్ (కమర్షియల్) సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్‌కు సీల్డు కవరు పైన "మోమినాబాద్ లీడర్ వద్ద స్టైపల్ స్టాండ్ కొరకు టెండర్"అని పేర్కొని అట్టి వాటిని 6-5-1963 లోపున పైవారి కార్యాలయమునకు అందునట్లు పంపవలెను.

టెండర్లు డివిజనల్ కమర్షియల్ సూపరింటెండెంట్ సికింద్రాబాద్ వారి కార్యాలయములో 8-5-63 సా॥ 3-00 గం. తెరువబడును.

పూర్తి వివరములకు స్టేషన్ మాస్టర్ మోమినాబాద్ లీడర్. సెంట్రల్ రైల్వే లేక డివిజనల్ సూపరింటెండెంట్ సికింద్రాబాద్ వారితో సంప్రదించవలెను.

గొప్ప వేలం అమ్మకం

1. ఉస్మానియాయూనివర్సిటీ సమీపమున పటాన్‌చావడి బేగంబజార్‌లో మాంటి మేనర్ రోపస్‌అపార్ట్ యింటి ఎదుట గల ఒక యిల్లు 7 షాపులు నేడు ఉ॥ 8-30 గం॥ వేలం వేయబడును.

ప్లాట్ అమ్మకం

2. (1) ఖైరతాబాద్, లకడీకాపూల్ వద్ద 1600 చ. గజముల ప్లాట్ చ. గజం: రు: 20/-

(2) పత్తర్‌గట్టి పటేల్ మార్కెట్ వెనుక 12 ప్లాట్లు:చ. గజం: రు:35/-

గొప్ప వేలం

(3) ఇసామియా బజార్ (స్కూల్ రోడ్) కాలేజ్ వద్దగల 7 మట్టిలు రెండు ఇండ్లను.

నేడు (28—4—63) ఉ॥ 10—30 గం. వేలం

ఆంధ్రప్రదేశ్ ఆక్షనీర్స్

ఇసామియాబజార్, హైద్రాబాద్- (ఆం. ప్ర.) ఫోన్ నెం: 41670.

సెంట్రల్ రైల్వే

ప్రకటన

సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ డివిజనులోని పర్భని వద్ద రిఫ్రెష్‌మెంట్ రూమ్సునందు రెస్టరంట్ అండ్ ఇండియన్ వద్దనుల్లో శాకాహార: మాంసాహార పదార్థముల తయారీకి స్టాటరింగ్‌లో పూర్వానుభవం గల వ్యక్తుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

2. దరఖాస్తులు దిగువ సమాచారమును కలిగియుండవలెను.

ఎ. దరఖాస్తుదారుని పూర్తి పేరు, అడ్రసు.

బి. నివాస స్థలము.

సి. సర్టిఫికెట్ల ద్వారా పూర్వపు స్టాటరింగ్ అనుభవము వివరములు.

డి. మంచి ఆర్థికస్థోమత, నడవడి సర్టిఫికెట్‌ను డి. సి. ఎం. లేక జిల్లా కలెక్టర్ నుండి పొందవలెను.

ఇ. దరఖాస్తుదారు యీ రైల్వేలో కాని లేక ఇతర రైల్వేలలో కాని నిర్వహించిన స్టాటరింగ్ వివరముల ప్రత్యేకముగా పేర్కొనవలెను.

ఎఫ్. అభ్యర్థి నిమ్నజాతి/ కొండజాతి గతికి సంబంధించి వున్న యెడల జిల్లా మెజిస్ట్రేట్ నుండి సర్టిఫికెట్ పొంది దరఖాస్తువెంట జతపరచవలెను.

3. ఈ రైల్వేలో కాని లేక ఇతర రైల్వేలలో కాని స్టాటరింగ్/ వెండింగ్ కంట్రాక్టులను రెండు యూనిట్లకు సమానమైన వాటిని నిర్వహించుచున్న యెడల అట్టి వారి దరఖాస్తులు పరిశీలించబడవు.

4. ఎన్నికయిన దరఖాస్తుదారు వ్యాపారపూర్వకమైన అగ్రిమెంటు యిస్తూ డిపాజిటుచేయవలసిన లైసెన్సు రుసుము, కిరాయి, సెక్యూరిటీ డిపాజిట్ మొదలగు వాటిని అడ్వాన్సుగా చెల్లించవలెను. దీనియొక్క నిబంధనలు షరతుల వివరములను డివిజనల్ సూపరింటెండెంట్ (కమర్షియల్) సికింద్రాబాద్ నుండి పొందవచ్చును.

5. దరఖాస్తులు రిజిష్టర్డు పోస్టు ద్వారా డివిజనల్ సూపరింటెండెంట్ (కమర్షియల్) సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ అడ్రసుకు పంపిన దరఖాస్తును సీల్డుకవరులో పంచి కవరు పైన "సర్వని వద్ద రిఫ్రెష్ మెంట్ రూమ్సు కంట్రాక్టు" అని పేర్కొని అట్టి వాటిని 15-5-63 లోపున అందజేయవలెను: యీ తేదీ తరువాత వచ్చే దరఖాస్తులు అంగీకరించబడవు. దరఖాస్తుదార్లు వ్యక్తిగతమైన ఇంటర్‌వ్యూకు తమ స్వంత ఖర్చుపైన పై వారి కార్యాలయమునకు హాజరు కావలెను. యీ సందర్భమున రైల్వే పాలకవర్గం ఎట్టి ఖర్చులు భరించరు.



ప్యాలెస్- హైద్రాబాద్ అజంతా- సికింద్రాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30.

నిర్మాత: ఎస్. ఎస్. వాసన్

దర్శకత్వం: కిషోర్ సాహు

సంభాషణలు: పండిట్ ముకరమ్‌శర్మ

పాటలు: షకీల్ సంగీతం: రవి

ముఖ్యమైన జిల్లా కేంద్రములలో కూడా వడుమ్తున్నది.

అంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్

టెండర్ నోటీసు

దిగువనందీనారించిన పనులకు పి. డబ్ల్యు. డి. స్టైపెండ్, రైల్వేలు మున్సిపాలిటీలలో రిజిస్టరయిన కంట్రాక్టర్ నుండి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తెలంగాణ ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. ముషీరాబాద్ హైద్రాబాద్ వారికి 14-5-1963 సా॥ 3-0 గం॥ వరకు అందునట్లు బిడకవర్లలో సీల్డుటెండర్లు కోరబడుచున్నవి. అట్టి వాటిని అదేరోజు సా॥ 3-30 గం॥ తెరువబడును.

క్రమ సంఖ్య	పని పేరు	టెండర్ నెంబరు	టెండర్ ఫారం వెల	టెండర్ డిపాజిట్	టెండర్ తెరువబడు తేదీ
(1.	ముషీరాబాద్ వర్క్‌షాప్ ఆవరణలో స్టోర్ షెడ్ నిర్మాణం.		రు.	రు.	
		2. 5-10	425/-		1-5-63 రు: 5-10 నగదు లేక మనియార్డరు ద్వారా చెల్లించి ఇ. ఇ. (టి.) ఎ.పి. ఎస్. ఆర్. టి.సి. నుండి పొందవచ్చును.
2.	సికింద్రాబాద్ డిపోలో స్టాండర్డ్ సర్వీసు స్టేషన్ నిర్మాణము మరియు స్టాటిక్ బిల్డింగ్ విస్తరణకు ప్రతిపాదన.	2. 5-10	805/-		"

పోరబడిన డిపాజిట్ పైకం నగదు లేక బ్యాంకు డ్రాఫ్టు ద్వారా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (టి) ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. ముషీరాబాద్ హైద్రాబాద్‌నకు చెల్లించవలెను. చెక్కులు అంగీకరించబడవు.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (టి)

జాతీయ రక్షణ నిధి సహాయార్థం

తెలుగు చిత్ర తారల

సంగీత, నృత్య, వినోద కార్యక్రమాలు

విజయవాడలో

16-5-1963

మరియు

హైద్రాబాద్ సందు

17-5-1963

అనన్య సామాన్యమైన యీ ప్రదర్శనను

తప్పక చూడండి.

డి. ఐ. పి. ఆర్. (ఆం. ప్ర.)